R No 1121

Local Records

Resto[illegible] [illegible]
No 15 [illegible] 34
Telugu [illegible]

సముద్రాద్రి పాళెగార్ల కైఫియతులోనుంచి వ్రాసినది.

స్వభాను సంవత్సరంలో నూరు. గుర్రంకొండను మంచి నవాబు బహదూరు వారి తరఫున ౧. మీరా సాహేబుల వారు షాబాలోకూంటా ౧౧ రాజ్యంలో వశపరచు దొడ్డిరాజు. పరిపాలన లగ్గరుకుండా బహదూరు మంగాని సాధించె. పిమ్మట వ్యయ నామ సంవత్సరమందు గుత్తికిల్లా యెట్టుకుందాయింబి రాజ్యమంతా దాడా చేసికొనిరి. శుభకృతు. నామ సంవత్సరమందు. బహదూరు సాహేబుల వారు. వసూలు చేసిరి. లోదుగా టిప్పుసుల్తాను. బహదూరువారి సైన్యముతో. శ్రీరంగపట్నానకుపోయిరి

యరతిమ్మరాజు కైఫియతునుంచి వ్రాసినది.

కాళయుక్తి సంవత్సరంలో యింగ్లీషువారు శ్రీరంగపట్నం ముట్టడి చేసికొని. టిప్పుసుల్తాను. కొట్టివేసినది.

రౌద్రి సంవత్సరం. యింగ్లీషువారు. గుత్తి దుర్గం చేసికొన్నారు.

సాముడి గలమ్మ కైఫియతు లోనుంచి వ్రాసినది.

౧౭౭౨ సైద్దులో మైసూరు పట్నం నుంచి హైదరత్ ఖానుడు ప్రబలుడై. శ్రీరంగపట్నం పరింతం. యావత్తు అధికారం చేస్తూవుండి. కడపవారలం వాసరుప. ౧౧. అక్కడ దాడా చేసి. గుత్తికివచ్చి. అంగీరస సం॥ మొదలు సంవత్సరములు. రాజ్యం చేస్తూవుండగా. వృషభ సం॥మందు. గుత్తికి వచ్చిరి. సాధారణ. సం॥ ముందు. పేష్వావారి. తట్టు దండు వచ్చినది.

సిద్ధార్థినామ సం॥ చైత్ర. బ॥ ౧౦. సాదుసుమలతో కాలం అయిపోయి సందున శ్రీరంగపట్నం పరింతం యింగ్లీషువారి వశము ఆయెను. ౧ సైద్దు. రౌద్రి సంవత్సరంలో కడపగుర్రంకొండ యీ పరింతాలను మేజరు మన్రో సాహేబుల వారు కలెక్టరుగా వచ్చినది.

కృష్ణగిరితాలూకావెలుదుర్తిక్షేత్రియంతు ౨౧ సైద్ధ. . . . . శకవర్షంబులు.

౧౬౯౭ అగునేటిమన్మథనామ. సం॥ బహాదూరుగుత్తి, ఠాణాతీసికొని గుత్తిమురా
రిరావు. యూర్పుడావారిని. ఖైదుచేసి శ్రీరంగపట్నం. సీమలకపాళదుర్గం మీదవుంచిరి.

శకవర్షంబులు. ౧౭౦౨. అగునేటిశార్వరినామ. సంవత్సరమందు కనుమకింది
కిపోయి. ఆరుకోడుఠాణా. తీసికొని. అచ్చటు మూడుసంవత్సరములు. పెయికా చేసివుం
డగా. అప్పుడు పేప్ మీందరా బచ్చండు. వుట్టి పురుగులు. పడి కనమకిందనే బచ్చెను. శ
కం. ౧౭౦౫. అగునేటి. శోభకృతునామసం॥ టిప్పు శ్రీరంగపట్నం సీమబందోబస్తిచేసెను.
శకం. ౧౭౨౦. అగునేటిసిద్ధార్థినామ. సం॥ చైత్ర బ॥ ౩౦. పగలురెండుఝాములకు శ్రీరంగ
పట్నంకోటలూటీ. వచ్చినందున శ్రీరంగపట్నంసీమ. ఇంగ్లీషువారిఠాణా. అయినది. శకం.
౧౭౨౧. నేటి రౌద్రి సం॥ కడపను బాకుకర్నూల్. మనోలుసా॥లవారు కలకట్టరికివచ్చినది.

నడిమిదొడ్డిపాళెగారు. మెసా వెంకటపతినాయుడు. వెంగప్పానాయుడు.
వరామప్పానాయుడు. వీరికైఫియతు.

నడిమిదొడ్డిపాళెగారు. మెసా వెంకటపతినాయుడు. వెంగ
ప్పానాయుడు. వరామప్పానాయుడు. వీరికై

పూర్వం శాలివాహనశకం. ౧౨౮౬ విజయనగరమందు. బుక్కరాయలవారు.
రాజ్యపరిపాలన. చేస్తూవుండగా వుత్తరాన యవనులమీద యుద్ధానకు పొయ్యేటప్పు
డు. భారిజమీయతు కూర్చే సమయాన ఉత్తరపాలింతల పినాకినీ నదివద్దకు మ్మెత్తలో.
వున్న మెసా తిమ్మానాయుడు రాయలవారి. ఆజ్ఞానుసారంగా. తానుకొంత జమియ్యతుతో.
విజయనగరానకు రాయలవారి. సముఖానకుపోయి వారితో కూడా. ఉత్తరభాగానకు.
ఢిల్లీవారిమీద యుద్ధానకు. ఈత పొయ్యేటప్పుడు. యీ తిమ్మానాయడుపోయి. ఆలడా
యీలలోగాను రాయలవారి సమక్షమున యుద్ధములో యెదురు. జగ్గవాండ్లు అ
య్యిబోలా మందిని. హతం చేసి ఢిల్లీవారి సరదార్లను తలకాయలు కోసి తెచ్చి. రాయ
లవారి సన్నిధియందు. వుంచగావారు. ఆ శిరస్సులు ఝండాలకు కట్టించి మెసా కుమా
2 రతిమ్మానాయనికి. బహుమానంనిలువు దోపు బ్బాసాగరం. కత్తిడాభయ. బామరా

లుయిచ్చి.అప్పుడుమతకలనుజయించి.జయభేరి వేయించి విజయనగరానకు
సకలపరివారంకాలుష్యూన్నుండగావచ్చిచేరినతదనంతరం సింహాసనాసీనుడైకూం
ర్చుండి. మెసాకుమారనాయక్కి పిలిచి.నీవుమాకార్యమందుసమర్థుడం.అసమ యశౌర్యం
చేస్తివి. నీకుయేమికావలెనని అడగగా. అప్పుడు ఆమ్మానాయడు కుప్పెళ్ళ గ్రామము
సర్వాగ్రహారముగా.జహాగీరుదయచేయించవలెనని మనవి చేసుకోగా రాయలు
వారు.సాంతఃకరణపూర్వకముగా. జహాగీరుదయచేసియిచ్చిరి గనుక అప్పుడు
తీసికొని.గ్రామానకువచ్చి కొన్ని సంవత్సరములు అనుభవించుకొంటూవుండిరి.ఈ
ప్రకారముజరిగినతదనంతరంకుమారమెసా ఆమ్మానాయుడు గతిపోయెనా
కాయనకొమారుడు మెసావెంకటప్పనాయుడు.కుప్పెళ్ళగ్రామమందు వుండగా.అచ్యు
తరాయలవారిప్రభుత్వమాయెను. అప్పుడువుత్తరానకు.లడాయిపగుళ అయినప్పు
డు.కుప్పెళ్ళలోవున్న మెసాకుమారఆమ్మానాయనికి.కొమారుడు వెంకటప్పనాయ
డువుండగా.అచ్యుతరాయలవారు.పిలువనంపించి సందునకొంతజమియ్యతులు.ఈవిజ
యనగరానకుపోయి. దుష్టులమీద (శత్రువులమీద) కార్యబాగంలోలడాయి.
అయినప్పుడు.మెసావెంకటప్పనాయుడు. బహుమందినివధించేసి. ఆను గాయా
లుపడి తనజమియ్యతులంతా.పోగొట్టుకొని.కార్యంజయప్రదం చేసికొనిరాయ
లవారిల్లోనూడా.విజయనగరం చేరినతరువాత. అచ్యుతరాయలవారిలోనె
లవుతీసికొని. మెసావెంకటప్పనాయుడు.కుప్పెళ్ళగ్రామానకువచ్చి.జహాగీరుఅ
నుభవించుకొంటూవుండెను. ఈ విధముగా.కొన్ని సంవత్సరములుపోయినపిమ్మ
ట.కృష్ణరాయలవారికి.సుమారుశాలివాహనశకం.౧౩౨౨ అనేటి ఆనంద
సంవత్సరమందు.పట్టాభిషేకమాయెను. ఆవుత్సవకాలమందు.సకలదేశాధిపతు

లను సాహేలవారు. అంతారాయలవారు. సేఖాపత్రేలు పంపించగా అనుమతి
చొప్పున పోతూవుండగా కుమ్మెత్త గ్రామంలో వున్న మెసా తిమ్మానాయనికి
కుమారుడు చెన్నమ్మనాయుడు తగినజమియ్యతులో. కృష్ణరాయలవారి. అభిషే
కకాలానకు పోయెను. అప్పుడుసకలదేశాధిపతులు. పాశెలవారు వచ్చియున్నం
దున. సకలమయినవారికి బహుమానం సన్మానలు. ఈయగలరేమన. చేయించి. సెల
వుయిచ్చిన తదనంతరమందు. కుమ్మెత్తలో వున్న మెసాచెన్నమనాయుణ్ణి. చూచి మీం
తండ్రి. మీ తండ్రి వెంకటపనాయుడు స్వామికార్యములోగా శానాగ్రత్రస్థ,
వృ
మేహావలు. చేసిస్తుందున. అతని జమియ్యతు. శానా హాలాఖు అయిపోయెను. విశే
షబహుమానం చేసేటందుకు. మా అన్న అచ్యుతరాయలవారు. అంతటివారుగా కపో
యిరి. అయినాచింతలేదుయిప్పుడు నీకేమిగావలెనని. అడగగా. అప్పుడమెసాచెన్నమ
నాయుడు యీ కుమ్మెత్తగ్రామానకు పినాకినీనదీ అవల దక్షిణం నాలుగుకోసులమీం
దకడవకొలనుగ్రామంవున్నది. ఆ గ్రామం నాకు జహాగీరు. దయచేయించవలెనని మన
విచేసుకోగా. కృష్ణరాయలవారు. మనవిచిత్తగించి అంతఃకరణపూర్వకముగా. బా
ఇకొండలంచునవుండే కడవకొలను. గ్రామం జహాగీరు దయచేయించియిచ్చి. ఆ గ్రా
మంలో పూర్వం. జనమేజయ. రాయలవారు ప్రతిష్ఠ చేసిన శ్రీ సదాశివ చెన్నకేశవ
స్వామి. దేవస్థానంవున్నది. పడితరదీపారాధన పక్షోత్సవాలు. కార్తీమాసపసేవలు.
బ్రహ్మోత్సవాలు. చకరగా భక్తిపూర్వకముగా. నడిపించుకొనిరమ్మని. రాయలవా
రసెలవుయిచ్చి. కడవకొలను గ్రామం జహాగీరు. యిచ్చినందున సన్నదులువ్రా
యించియిచ్చిరి. గనుకె మెసాచెన్నమనాయుడు. రాయలవారి అప్పణతీసికొనికడ
వకొలను గ్రామానకు వచ్చి. యీరెండుగ్రామాలుని రాచ్చైదనగా. అనుభవించు

కొంటూ వుండెను. ఈప్రకారముగా వుండెను. ఇంతలో చెన్నమనాయడుచని
పోయెను. ఆయనకొమారులు. చిన్నాయడు. పెద్దనాయడులనేవారు. యిద్దరును
మాళ్ళు వుండిరి. ఈయిద్దరిలోగా. చిన్నాయునికి సంతానం లేకపోయెను. పెదనాయ
నికి. ముసిలి చెన్నమనాయడు. యర్రచెన్నమనాయడు. అనేవారుయిద్దరుకొమాళ్ళు
వుండిరి. ఈయిద్దరిలోగా ముసిలి చెన్నమనాయని కొమాళ్ళు పెదనాయడు వెం
గప్పనాయడు. యిద్దరు. ఈయిద్దరిలోగా. వెంగప్పనాయడు. చిన్ననాడే రామభక్తుడై
ఆయుర్వ్రయమై వీరుడై నిలిచెను. పెదనాయునికి సంతానం లేకవున్నందున యీకుమ్మె
త్తకడవకొలను. రెండుగ్రామాలలోగా. తనపినతండ్రియైన. యర్ర చెన్నమనాయ
డువుండెను. ఆ యర్రచెన్నమనాయనికి. నల్లచెన్నమనాయడు. పెద్దవెంకటపతినాయ
7 డు. చిన్నవెంకటపతినాయడు. చిన్నవెంగప్ప. పెద్దవెంగప్ప. అనేవారు. అయిదుగురుకొ
మాళ్ళు వుండగా. యర్రచెన్నమనాయని మనుమడు. నలచెన్నమనాయడు వుండి వె
సాముసిలి చెన్నమనాయని. చేతికి ముద్ర వుంగరం. యిచ్చి ఆయనకాలం చేసెను. ఈ
ముసిలి చెన్నమనాయడు. కుమ్మెత్తకడవకొలను రెండుగ్రామాలు. నిరాక్షేపనగా
అనుభవించుకొంటూ. తనజమీన్దారులతో మహాపరాక్రమవంతుడై ప్రసిద్ధ
వంతుడై బకొనొకనాడు వేటపన్నివారం వెడలి కడవకొలను. గ్రామానకు పశ్చిమ
భాగం. మృగాలవేటాడుతూ. మూడుకోసులపరియంతరం పోగా అక్కడసాం
తవి ఆవుల గూళ్ళు మూడు దొడ్లు వుండగా. సారమేయాలను మృగాలగా విసారి
నందున. రెండు గ్రామసింహాలు మూడు దొడ్లు వున్నవదుమ వుండినదొడ్డిలోకి
దూరిపోగా. ఆదొడ్డిలో. కుందేలు పిల్లలపెట్టుకొని వుండి కుక్కలను తరిమినం
దున ముసిలి చెన్నమనాయడు అత్యాశ్చర్యపడి పెదకకువచ్చి సాయంకాలాన

ము కడపకోలను గ్రామం చేరివుండగా కొన్నిదినములకు కల్యాణం కలబరిగిమీా
దికియుద్ధసన్నద్ధులై సమస్తమైన జాగీరుదార్లను పిలిపించగా కడపకోలను
గ్రామంలో వున్న ముసిలి చెన్నమనాయడు తన జమియ్యతులో కూడా విజయనగ
రానకు కృష్ణరాయలవారి సమ్ముఖానకు పోయిన తదనంతరం రాయలవారు లస్క
రు కూచు చేయించి కలబరిగె మీాదికి వెళ్ళగా సమస్తమయిన నిజాములు ఆక
లబరిగె దగ్గరికి భారీషాజులు స్తోమంగా కూడి వున్నందున రాయలవారు సమస్త
మయిన వారిని పిలిపించి యీ యుద్ధమందు వెనక్కు తిరగక లడాయి చేసి శత్రువలాయ
నం చేస్తే మీాకు సకల బహుమానాలు యిప్పిస్తున్నారము అని వీరకంకణాలు తాం
బూలాలు యిచ్చినంతలో గాలడాయికి ఘర్వు అయి యుద్ధము చేయగా అప్పు
డు బహుమంది సర్దార్లు మెసాము సిలిచెన్నమనాయడు సొన్నలాపురం వాండెవా
7 రు యింకా పాళెలవారు సహాయెకస్థులు అయి యుద్ధానకు నడిచినంతలో తి
మాధ యుద్ధప్రసరికి అయి కృష్ణరాయలవారి షాజు విరిగినందున రాయలవారు
చెమ్మెత్తిఘల్లున కూపి యీ సమయమందు యెవ్వరు యెదురెక్కి శత్రువలాయ
నం చేస్తూవున్నారో వారికి సకల బహుమానాలు బిరుదులు యిప్పిస్తున్నామని చె
ప్పినందున ముసిలిచెన్నమనాయడు యింకాకొంతమంది సరదార్లలో కూడా తు
రుష్కులవారి లస్కరు మీాదికి యెదురెక్కి తరుముకొని వస్తూవుండిన నిజామా
ది షాజుల మీాదికి దూరిచిత్తారావి సంధించినట్లుగా యుద్ధము చేసి ముద
టికొప్పు విరగగొట్టినందున యీ పక్వపుజు యెకరానిసనదూరగా నిజాము
లషాజువారి గి హాహాకారమై పోయినందున కలబరిగిలో వరాహధ్వజమెత్తిం
చి జయభేరి వేయించి ఆ మీాదట సమస్తమయిన జహాగీరుదారను పిలిపించి

బిప్పుతప్పులు విచారించి జఖముపట్టించి ముసిలిచెన్నమనాయకున్ని విచారిం
చగా భారీగాయములతో స్థలాంతరమందు పడివుండగా శ్రీకృష్ణరాయ
లవారు పోయి జఖములు కట్టించి తమ డేరా దగ్గర డేరా కట్టించి వేయించి
కాపాడించి స్వస్థమైన పిమ్మట ఆ దండు పోజులతో కూడా విజయనగరా
నకు పోయి సకలమైనవారికి శెలవుయిచ్చి కడవకొలను మెసాముసిలిచెన్నమనాయు
న్ని చూచి పాలకపుభయ, చామరాలు ఖాసాపట్లుడు. గుర్రం కళింగతురాయి పుడాసు
పొవురాగండపెండేరం. తెల్లనిశాని బంటెమీద నగారా మొదలైనబిరుదులు
అయివత్తారు మండలీకరగండ పూర్వసింహాసనాధీశ్వర. అనేపేరు యిచ్చియింకా
యేమికావలెనని అడిగినంతలో ఋష్యశృంగపర్వతానకు ఆగ్నేయభాగమం
దు. ప్లవంగనదివొడ్డు చేసికొని లోగడనాకు జాగీరుయిచ్చిన కడవకొలను గ్రామం
పర్యంతరం. వుండే అరణ్యం దయచేయించవలెనని మెసాముసిలిచెన్నమనాయ
డు. కృష్ణరాయలవారినడుగగా. మనవి చిత్తగించి అదే ప్రకారము యిచ్చిపంపి
చినందున చెన్నమనాయడు. అప్పుడాతేసికొని. గ్రామానకు వచ్చివుండు దొడ్డు
వుండిన నడిమి దొడ్డిస్థలం తమయిల్లుకట్టించి యిష్టయిలువేల్పు శ్రీ చెన్నకేశ
వస్వామి దేవస్థానం ఆంజనేయదేవస్థానం కట్టించి శిలాప్రతిమలు చేయిస్తూ
వుండి కోటకట్టించి నడిమిదొడ్డి అనే పేరు పెట్టి గ్రామం ఆబాదు చేసి చెన్న
కేశవస్వామిని ప్రాణప్రతిష్ఠ చేసి ఆంజనేయస్వామికి అదే ప్రకారం చేయిం
చి సంప్రోక్షణ చేసి దివిపి అఖండాలు పెట్టించి సంతర్పణలు చేయించి వుత్స
వం నడిపిస్తూవుండిరి కొన్ని సంవత్సరములు జరిగిన తరువాత కొలుయిచ్చి
పేటు కట్టించి. పెంపు అవుతూనే సంతసాగించి చెన్నకేశవస్వామికి. విగ్రహాలు

చేయించి వుట్లు తిరుణాలు సాగించి షష్ఠోత్సవాలు కార్తీకమాస సేవలు నడు
12 పుతూవుండిరి. అర్చకునికి కాలక్షేపానకు నారంభం కాదారంభం. భూమి వేసి
యిచ్చి. అఖండానకు నైవేద్యానకు నైలకు నాయనిమాండు మాన్యాని షర్క్రత్య చే
సి నడిపిస్తూ వుండిరి. కార్తీకమాసోత్సవానకు దినం ఒకి రెండు రూపాయలు
యిస్తూ వుండిరి. సంవత్సరోత్సవం వుట్లు తిరుణాళ్లకు నాయనివారు పైవరవాలు
గ్రామాల మీద. పేటు మీద వర్తన చేసి యిచ్చి వుండగా యీ ప్రకారము నడుస్తూ
వుండెను. ఈయన నడిమిదొడ్డి గ్రామానకు పశ్చిమం పావుకోసు మీద తన పేరు పెట్టి చె
న్నవరం అనే గ్రామం కట్టించెను. ఈ ముసిలి చెన్నమనాయుడు నడిమిదొడ్డి గ్రా
మంలో వుండెను ఈయన తమ్ముడు యర్ర చెన్నమనాయుడు కడవకొలను గ్రా
మంలో వుండెను. ఈ ప్రకారం కొన్ని సం॥రములు జరిగిన తదనంతరంము సిలి
చెన్నమనాయుడు చనిపోయెను. ఆయనకొమాళ్లు పెదనాయుడు. చిన్నాయు
డు యిద్దరు వుండిరి. నడిమిదొడ్డి గ్రామం కస్తేటువ్పుడు కడవకొలనులో వున్న కా
13 రుమంచి అయ్యప్పరాజుకు. కరణీక బాధ్యం యిచ్చి వుంచి వుండెను గనుక ముసిలి చె
న్నమనాయుడు చనిపొయ్యేటప్పుడు చిన్నవాండ్లు వున్నారు. సంస్థానం వుద్ధారం చేసి.
దేవు కీర్తి సంపాదించుకొమ్మని యథావిధిగా మిరాశి అనుభవించుకొంటూ వుండమ
ని చెప్పి పోయెను. అటుపిమ్మట ముసిలి చెన్నమనాయని పెండ్లాము వెంకటమ్మ
నాయకురాలు వుండి కరణం. అయ్యప్పరాజు. యీ వుభయులు యేకోద్యమ
గా. చిన్నవాండ్లను దగ్గర వుంచుకొని యీ వస్తూ తామే విచారించుకొంటూ వుండి
వెంకటమ్మనాయకురాలు. తన పేరిట నడిమిదొడ్డికి యీశాన్య భాగమందు.
ఒక కోసు మీద. వెంకటంపల్లె అనే. గ్రామం కట్టించి తన నామంగా ని పేరిట. వెంకటం

పట్నెకు పడమట పావుకోసుమీద నాయనిపల్లెగాను కట్టించి యీగానుమాన
ను దక్షిణం కోసున్నరమీద. వెంకటమ్మ చెరువు కట్టించెను. యింతలోగా చి
4 న్నాయుడు చనిపోయెను పెద్దనాయనికి పెండ్లిచేసెను ఆ పెద్దనాయుడు గొప్పవాడై
వుండెను. అప్పుడు శాలివాహనశకం ౧౩౪౨ తారణ సంవత్సర చైత్ర శు ౬ భాను
వారం. కృష్ణరాయలవారు అస్తమించిపోయిరి గనుక రాజ్యం అంతా ధర్మపరిపాలన
చేసే దేశాధిపతి పోయెనని. ప్రజలు తల్లడపడుతూ వుండిరి రాయలవారి భా
ర్య తిరుమలాదేవి. అనేవారికి. ఒకకుమార్తె వుండగా. ఆ చిన్నదాన్ని అల్లుడు రామ
రాయలవారికి యిచ్చి వివాహం చేసి తమదగ్గర వుంచుకొని వున్నందున. అళియ
రామరాజు అనే పేరువచ్చెను. ఈ రామరాయలవారికి విజయనగరం. పట్టాభిషే
కం చేయవలెనని యత్నములోగా వుండగా పలతేయ తిమ్మడు అనేవాడు కృష్ణ
రాయలవారి. బొక్కస బండారాల మీదవుండెను గనుక రామరాయలవారికి ప
ట్టాభిషేకం. చేసేది తనకు సరిపడక లోగాలోగానే కొంతపదార్థం సాగించి.
తాను వెళ్లిపోయి ఫౌజు బందుచేసి అళియరామరాయణ్ణి కొట్టివేయవలెనని వి
జయనగరానకు. కూచుదరకూచు. చేయించి ఫౌజులో వస్తూవుండగా ఈ వర్త
మానం అళియరామరాయలవారు విని మెువారు తీసి రాలోరాతు వచ్చెను
గొండకు దాఖలు అయి అక్కడనుంచి పెమ్మసాని తిమ్మానాయణ్ణి పొండవారినిమె
సా పెద్దనాయుణ్ణి యింకా జహగీరుదార్లకు ఖిల్లా పత్రలు పంపించి. మామీయా
వత్సపు జులలో కూడా యజ్ఞకాయకోవచ్చెద నని. వ్రాయించివున్నందున. అదే
ప్రకారముగా సకలమయిన వారిలో కూడా. మెసా పెద్దప్పనాయుడు పోయినం
తలోగా. రామరాయలవారు సకలక్షయ తిమ్మనిదుర్మార్గాలు అందరకు చెప్పి

తరతరాలనుంచి మీరు స్వామికార్యములో. బహుసాహసం చేసి. క
ష్టపడి. సకలబహుమానాలు. బిరుదులు సంపాదించుకొన్నారు. ఇప్పుడున్ను
యీకార్యం. నిర్వాహకం చేసి శత్రుఖండన చేస్తీరాయనా మీకు. విశేషించి బహు
16 మానాలు బిరుదులు యిప్పిస్తున్నామని చెప్పి సలకయ తిమ్మనాయుడు వుండే పూర్వో
త్తరము వాడు యెక్కడ వుండేది షాజు వుండే రీతి. ముందర యే తల్లు సాగివచ్చే
సంగతి తెలుసుకొని వచ్చేవారు. యెవ్వరిచే తమీ తహ్కీకు వర్తమానం తెచ్చే
టందుకు జోరువారు కార్లను పంపించమనగా. అప్పుడు మెసా పెద్దప్పనాయ
డు ముందుపడి తహకీకు. ఖబరు తాను తెప్పిస్తున్నాననని. తాంబూలం తీసికొని సల
కయ తిమ్మని షాజు తాలూకి అంపతగినవారిని పంపించి. నిజవర్తమానం తెప్పిం
చి యావత్తు వుజును వెంట తోసికొని. ఘుండికోటవారు సొన్నలాపురం. వాండెవా
రు మప్పనాయడు మెసా పెద్దప్పనాయడు తనజమియ్యతుతో. షాజునడిపించి
రాతోరాత్రి ఆదవానికివచ్చి వుత్తరభాగం తుంగభద్రతీరమందు. సలకం తిమ్మ
ని షాజు. మీద చప్పాబడి నరికి హతాహతం చేసినందున హతశేషులైన షాజు
తో సలకెయ తిమ్మనాయుడు పారిపోతూవుండగా. పెమ్మసాని వారున్ను వాండెవారు. మె
17 సావారు యీముగ్గురు ఖాసాగరాలు వేసికొని పోయి. సలకెయ. తిమ్మనాయ్ని శిరచ్ఛే
దనం చేసి ఝండాను కట్టినందున అప్పుడు అళియరామరాయలవారు. మెసా
పెద్దప్పనాయని చూచి. చాలా గౌరవించుకొని. నీకు యేమి కావలెనని ప్రశ్న
వన చేసికున్నందున. రామరాయలవారు అడగగా పెద్దప్పనాయుడు. మనవి
చేసుకొన్నది శీమలో గ్రామన్నకావలి దయచేయించవలెనని విజ్ఞాపన చేసి
కున్నందున రామరాయలవారు చిత్తగించి. చాలా దయచేసి. యెల్లలూరు

తాడిపత్రి పులివెందుల శింగనమల చింతకుంట జమ్ములమడుగు యేటూ
రు వగైరా ఆ యీ గ్రామాలకు నూటికి పదివరహాల ప్రకారం నిర్ణయం చేసిపుల్ల
కల్లు మదిరెపల్లె రామలింగానాయనిని పల్లెపుట్లూరు దాసలెదువులు బుక్కపట్ల
గొడ్డుమరి చింతకాయల మందపలకం చెరువు వగైరా గ్రామాలు మొకాసాలు.
యిచ్చి పసదు వేయించియిచ్చెలవలయిచ్చినందున. రామరాయలవారి ఆజ్ఞ
జేసికొని. గ్రామాన కువచ్చి చేరి యీప్రకారం బహు దినములనుంచి. అను
భవిస్తూవుండగా. మొసాపదనాయడు. చనిపోయెను. కారణం అయ్యపరాజు.
యీయనకు మారుడు. వెంకన్న చనిపోయెను వెంకన్నకుమారుడు వెంకన్నకుమారు
డు సీతారామప్పవుండెను. మొసాపెదనాయనికుమారుడు. రామానాయుడు వుండెను.
ఇంతలో గాంధివ్లివారికి రాయలవారికి కార్యభాగం కావలసి. ఉభయదళాలు సర్వదా.
నదేతిరాదకు. పోయి అంత దిగయి రుస్తైన్యాలవారికి. అనేకమయి నలదాయి. అయి.
విజయనగర సింహాసనాధీశ్వరుల దళములో. బుద్ధిమంతులైన ప్రధానులు లేకకా
లానుసారం గా ప్రజాపరిపాలన చేసే ధరలోలు నిర్వాహం అయిపోయి నందున వర.
పతులైన స్వంకళ్యాణవిప్లి అయిదేశాధిపతులు పాళెగాండ్లు సరదార్లు అంతా హాత.
మై పోయినందున హాతశేషమైన జమీయతులో తమతమస్థలాలు చేరిరి. అ
ప్పుడు వాస్సినాపురంవారు వర్శదావదే పుత్తూరి చికొంత జమియ్యతులో వచ్చిర.
గ్ను దేశం. అంతా. గొతమాత్రం వెంపెుదలుకొని. ఖాజరావేసికొని. అప్పుడుయీ
పాళెలు అన్నిమరు షాహ లవారికి దద్దైదరాబాదులోకి నిజాముద్దౌలా
వారికి. నడుస్తూవుండెను. అప్పుడు యీనడిమి. డొడ్డిలోగా శీతారామప్ప.
కరణం. మొసారామానాయడు వుండెను. చెడ్డాయి నిజాము ద్దౌలా వారికి యి

స్తూవుండిరి. ఈ విధాన కొన్ని సంవత్సరాలు. పోయిన తదనంతరం. కడప శిద్ధవటం
సూబాలోకి. దాఖలు. అయెను. అప్పుడు కానుగోయి తిమ్మప్పను. చౌదారునిము
ఖాంతరం మయ్యాశాను హైదరాబాదులోకి నిజామ ద్దౌలావారికి యిస్తూవుం
డిరి ఈ ప్రకారం కొన్ని సంవత్సరాలు. జరిగిన మీందట యింతలోగా పాళెలు అ
న్ని అర్కాడు ~~అతాసుబా ఖాజులు~~. కు నిజామ ద్దౌలావారి తట్టు నుంచి. సాదు
ల్లాఖాన్ బహాదూరు వారికి యిస్తూవుండిరి ఈ ప్రకారముగా కొన్ని సంవత్స
రాలు పోగా. కడప కందనూరులు. అర్కాడు. సుబా ఖాజులు కూడివా తివారి
లో అనాన్సి స్వాకలవాలు. చేసి అనేకమయిన యుద్ధమయి. వజీర్లు నరవాల్లు.
వా తమ్మె పోయినందున నంతలోగా. రాజ్యమంతా శానా తహతహా పడుతు
వుండగా. వుత్తరాననుం బిమహా రాటేలు. ఖాజుబందిలో. దకరను దేశావక
యె కి. రాజ్యం అంతా తాబా చేసికొని. అప్పుడు యీ నదిమి దౌడ్జిలోగా.
20. రామానాయని సంతతి లేక పోయెను. గనుక యిద్రు చెన్నమనాయని మనుమడున
ల్లచెన్నమనాయడు వుండగా ఈ చిన్నవాన్ని దత్తున్ని చేసికొని వుండెగనుకయీ
నల్లచెన్నమనాయడు. కరణం శేతారామప్ప చనిపోయినందున యీయన కొ
మారుడు. లక్ష్మినారాయణ వుప్పుండిరి. అప్పుడు యీ పాళెలు. అన్ని గుత్తిలో
కి దాఖలు అయెను; గుత్తిము ఖ్యారా రాయ శోవారి తాశా అయివుండెను అప్పు
డు హాడివారు తాడమరి వారు. రాయదుర్గం వారు. మురారాయ కోవారికే.
తరగబడి రాజ్యం. అంతా దాడిపెట్టి కల్లోలం చేస్తూవుండిరి. నదిమి దౌడ్జి
నల్లచెన్నమనాయడు. వీరిలో కలయక గాలిమంలో వుండగా. అప్పుడు
యీ నదిమి దౌడ్జిగాలిమం. తెప్పబస్తీగా వుండెను మురారాయ కోవారు చౌ

డాయియిమ్మని. అడిగినందున. లోగడ మొగలాయివారికి యిచ్చినప్రకారం. యి
స్తూవుండిరి. ఇంతలోగా నల్లచెన్నమనాయుడు. చనిపోయెను. ఆయనకు మారు
డు మొసా పెదకేశవప్పనాయడు వుండెను. కరణం లక్ష్మీనారాయణ వుండెను.
ఈప్రకారం కొన్ని సంవత్సరాలు జరిగిన తదనంతరం నడిమిదొడ్డి గ్రామం బస్తీగావ
ర్తకులు రయితులు వున్నందున. ఈ గ్రామానకు శ్రీ సుభాసు, (సమాచారు)
వున్న గ్రామాలవారు. మురారాయకరివారితో క్షుద్రవాక్యాలు చెప్పినందు
న వారున్ను అర్థాపేక్షకులయి. నడిమిదొడ్డి గ్రామం తాకాయి యిమ్మని అ
డిగితే మీకు చెల్లాయి యిస్తూవున్నారము. నౌకరీలో బుజువు. అయ్యి
వుండిన్ని మీరు క్షుద్రులమాటలు విని. గ్రామం తాకాయి యిమ్మని. అంటు
న్నారు. మేము మీపిల్లలమని. యెంతమనవి చేసికొనినా. వినక మురారాయ
కరివారు. ఫౌజులో వచ్చి. నడిమిదొడ్డి గ్రామానకు కోసు మీంద వుత్తరంస్తుంగ
జోమల తాలూకు. గాజులపెరవ దగ్గర వచ్చి లసకరు దిగి అక్కడనుం
చి నడిమిదొడ్డి గ్రామానకు ఫౌజువచ్చి. ఘూరాయించినందున. నెలదిన
ములు పోరాడినాగాని. నిర్వాహకం లేక. కౌలు యిచ్చి మోసం చేసి ప్రమాణంయి
చ్చి. తాణా వేసికొనిరి. చిత్రభాను సంవత్సరమందు. వర్తకులను రయితులను
దండగవేట్టి. కదిం మురతనద్వికం చనపల్లె వెంకటరాయడ్ని పట్టుకొనిపోయిరి
గ్రామం అరూపకం అయి. పోతెనా. యి వుండెను. ఇంతలోగా స్వభాను సంవ
త్సరమందు. గుర్రంకొండ నుంచి నబాబు బహదూరు. తరఫునుంచి. మీరు
సాహెబు వారు. భారీ ఫౌజులో యీరాజ్యానకు వచ్చి. రాజ్యం అంతా
చిపాయలు మేలు చేసి. తాడిమరియాద వత్సనిర్మూలం చేసి. నడిమిదొం

డ్డికివచ్చి. రాత్రి. సరిహొద్దున లగ్గను యెక్కి. బహుమందివరికి. మెసా కేశవప్ప
నాయణ్ణి. శాహా గాయాలు చేసి. యుండ్లు గద్దవించికోట పేట యావత్తూ నిర్మూ
లపర్చ్యాలం చేసి. రయితులదారలను పట్టుకొని. యావత్తూ పూర్వోం రాయ
3 లవారి సన్నదులు తామ్రశాసనాలు యావలవేసి. గలాయివారి సన్నదులు.
మురారాయజోవారి కాగితపత్రాలు. అన్ని మీరు సాహెబులవారి తపా
యాలో పోయెను. పెదకేశవప్పనాయణ్ణి భారిగాయములలో వుండగా
విడిచిపోయిరి. అక్కడనుంచి వడిమిదొడ్డికి వచ్చినాడు. అయినగామం
లో వుండుకొని కొలు భరవాసాలు యిచ్చినందున. కొంతమంది రైతులు వర్తన
లు. చేసివుండిరి. మురారాయజోవారు చౌదాయి యియ్యమని తగాదా చేసిరి. గ
ముతల లవ స్వల్పము యిస్తూవుండిరి. నాల్గు అయిదు సంవత్సరములు. జరిగిన
తదనంతరం. లోగడప్రకారము నాల్గువేలరూపాయలు. యిస్తూవుండిరి. ఈ
ప్రకారం. అయిదు. ఆరు. సం||రాలు. జరిగెను. ఇంతలోగా మన్మథనామసంవత్స
రమందు నవాబు బహాదూరు వారు. భారీ ఫౌజులతో వచ్చి గుత్తికిల్లాచు
ట్టురాయించి రాజ్యం అంతా దాకాచేసికొనిరి. అప్పుడు వడిమిదొడ్డిలో
4 గామెసా. పెదకేశవప్పనాయడు కరణం లక్ష్మినారాయణప్ప. వుండిచనిపోయి
రి. మీదట ఆయన కుమారుడు. దాసప్ప. వుండెను. మెసా పెద్దకేశవప్పనాయ
నికి. చెన్నమనాయుడు పెదనాయడు వెంకటపతినాయడు. వెంకటప్పనాయ
డు. రామప్పనాయడు. అయిదుగురు కొమాళ్లువుండగా. రాజ్యం అంతా దాకా.
అయినప్పుడు వడిమిదొడ్డినుంచి మందిలో హాజరుకు రమ్మని. బహా
దూరువారి ఫరవానా. సాదిరు. అయినందున. పెదకేశవప్పనాయడు శాహా

వృద్ధ అయి వుండెను గనుక యీయన. పెద్దకుమారుడు చెన్నమనాయడు.ము
న్నూటికి మందినితీసుకొని. గుత్తికి బహాదూరు వారి భేటి అయి వాకుం. ప్రకార
ము నౌకరీలోగా వుండెను గుత్తికిల్లా మీద హాల్లా అయి లడాయి అయినప్పుడు
దానామేహనతు. చేస్తూ వున్నందున. గౌతమాత్రితంబహాదూర్ వారి ఖానా. అయి
నతర్వాతను చెన్నమనాయనికి నడిమిదొడ్డియినాము యిచ్చివుండిరి చెన్నమ
౫ నాయడు లస్కరు వెంబడిన పోతూనే వుండెను. మందికి నెలనెలకు నగదానగదే
సంబళం. చెన్నమనాయనికి పరదారికి. దరమాహోరహాతి యిరువై అయిదువర
హాలు యీ. శివాయి తహారీరు సహాయిస్తూ వుండిరి. చెన్నమనాయడు కాలం ఆ
యెను. ఆతర్వాతను యీ చెన్నమనాయడూని తమ్ముడు. పెదనాయడు యీమ
న్నూటికి. మందిలో కూడాలస్కరు. హాంరహో వుండెను. ఇంతలో గాలస్కరు కనమ
కిందికి పోయెను. పెద్దప్పనాయడు. దండువెంబడిగా వుండెను చెన్నమనాయడు
పోయినతదనంతరం. నడిమిదొడ్డి గరువమాలను సర్కారు తట్టునుంచి గీర్ధరాయ
డు అనే అమీలుదారుడు వచ్చి ఒక సం॥రం వుండి. ఆయన తగైరు అయి. వల్లంకొ
డ క్రిష్టప్ప. అనే. అమలుదారుడు వచ్చి. అమలు చేస్తూ వుండి. చెన్నకేశవ స్వామి.
వుట్లతిరుణాల నడుస్తూ వుండినది రథోత్సవం సాగించవలెనని గుత్తిలో సుబా
౬ దార్లు కోటి నరసయ్య గారిలో మనవి చేసి. వారి సెలవుమీద సరకారు తట్టును
చి. కొంత సాహాత్యం చేసికొని తాను గరువమాల మీద రయితుల మీద ధర్మఖ
ర్చు పట్టి వేసినాను. తన సంబళం కొంత యిచ్చి వుట్లు స్తంభాలు. ఏరికించి రథంచే
యించి అందుకు తగిన సామాను. సాహాత్యం చేసి. రథోత్సవం సాగిస్తూ అఖం
డం పడితరం నడిచేటందుకు నాయని వరహో నెలగని. నిరర్షు చేసి పత్రోత్సవ

కార్తీకమాసోత్సవం.రథోత్సవానకు పూర్వప్రకారం.నాయనిముప్పెవరపోలు
యిప్పుస్తూ వుత్సవం చేయిస్తూవుండెను.ఈప్రకారం.మూడునాలుగ.సం॥రములు
నడుస్తూ వుండగా.కృష్ణప్ప.అమలు తప్పైరు అయికుప్పరాయి.తిరుమలరాయ
డువచ్చెను. ఆయన అదేప్రకారం.నడిపిస్తూ వుండెను. ఈప్రకారం.వుండగా.బహా
27. దూరువారి.లష్కరు.కనమకిందికిపోయి.ఆరకాడుకిల్లా షహారుపనాసవా.
ముత్తికవేసినప్పుడు చుట్టు ఫౌజు ఘూరాయించి.వుండికిల్లాలగ్గకు విడిచిన
ప్పుడు.ఆ రాత్రిదు దగ్గెర మెసాపెద్దప్పనాయడు తనముస్నాటికిమందితో.
తనబిరుదు లుభటూజులు.పాగడుతూవుండగా.బహాదూరువారి. రూబరూ
తనమందితో.పోయి.కిల్లాకునిచ్చెనవేసి.లగ్గుయెక్కి తెల్లనినిశాని.బురుజుమీ
దయెత్తించి.నగారావేయించి.మందితోనిలచి.భటూజు.అయి.వత్తారుమండవీ.
కరగండపూర్వనింహాసనాధీశ్వర.మెసాపెద్దబ్బూమండతేందారు. అన్నికైవా
రం.సేయగా.చూచిబహాదూరునబాబులవారు.బహుఖుసాలు.అయి.
ఖిల్లాతాజావేసికొని.రాయజివారిని.తమస్వాధీనం.చేసుకొనిరి. అప్పుడు
బహాదూరువారు.మెసాపెద్దప్పనాయక్ణి చూచినీవు.మారూబరూ.పాహా
పరాక్రమం చేస్తివి. సకలమైనబిరుదులు.నీకుచెల్లును. అనగా. D17ఈ.
28 శార్వరినామ సం॥రమందు.మెసాపెద్దప్పనాయడు.బహాదూరువారికి.ఖునీకషు
చేసినిలచి దేవరానడిమిదొడ్డి పూర్వంకృష్ణరాయలవారు.సర్వమాన్యము గాజా
గీరుయిచ్చి.బహుమానాలుబిరుదులుయిచ్చి వున్నందున తరతరాలనుంచే.
అనుభవిస్తూవుంటిమి.ఈవల.మొగలాయివారి.అమలు అయినప్పుడు.
నిజాముదౌలావారు.చౌథాయి. అనిరెండువేల.రూపాయలు కొన్నిసంవత్స॥

రములు. అటుతరువాతను నాల్గువేల రూపాయలు తీసికొంటూ వుండిరి. అప్ప
కారం తేకుండా సర్వమాన్యముగా దయచేయించవలెనని. అర్జీ చేసుకొన్నం
దున బహాదూరు నబాబులవారు మెచ్చి ఖాసాగుర్రం చౌరీలు యింకా బహుమా
నాలు యిచ్చి సర్వమాన్యముగా యీ నడమదొడ్డి వెంకటంపల్లె నాయనిపల్లె
ముదిరపల్లె వుప్పలికల్లు అయిదు గ్రామాలకు మొకాసా పరవానా వ్రాయించి
29 యిచ్చివున్నందున. అక్కడ లస్కరు వెంబడిగా తన మందిలో వున్నవాడై పె
ద్దప్పనాయుడు అక్కడ వేచని పోయెను తదనంతరము పెద్దనాయని తమ్ము
డు. మొసా వెంకటపతినాయుడు. యీ ముస్తేటికి వుండిలో కూడా. గుత్తి కి
ల్లాదార్లవారి తైనాతిలో వుండెను. ఇంతలో శుభకృతు శోభకృతు సంవత్స
రమందు బహాదూరు నబాబులవారు. అవతార సమాప్తి చేసిపోయిరి. గను
కటిప్పు సుల్తాన్ బహాదూరువారు పైన్నాయిటూత్రి రంగపట్నానకు పోయి
శీమా ములాలం అంతా విచారించుకొంటూ బంకర భండారాలు యీ
వత్తు చూచుకొని తన రాజ్యంలో వ్యవహారాలు. అదలాబదిలి చేసి తుకిడీ
లు చేసెను. అప్పుడు సాధ్యసాధారణ సంవత్సరములో గా. పదివేలకు తు
కిడీలు చేసినప్పుడు శృంగజిమల తాలూకు ౨౪ గ్రామాలు కసబా న
30 డిమిదొడ్డి గ్రామాలు. కసబా నడిమిదొడ్డి వెంకటంపల్లె నాయనిపల్లె వుప్ప
కల్లు ముదిరెపల్లె. వుభయం కసబా మినహా యిరువైయెనిమిది గ్రామాల
ను హాజూరునుంచి యిద్దరు అమలుదార్లు వచ్చి శింగనమల పడమటి
పట్టెకు. గులాం మల్లిఖాను సాహెబు. అమలుదారుడు చేస్తూ వుండెను. తా
లూకు ప్రాంత్యారం. పట్లు చక్రయపేటు సాదనపల్లె పెరవలి. పల్కుంబెరు వురాబ

పల్లె. ఆనందరాయనికి పేట యిరిపెందలనిధనవాడు నడిమిదొడ్డి తాలూ
కు వెంకటుంపల్లె నాయని పల్లె వృళ్లికల్లు మదిర పల్లె యీ గ్రామాలు. అన్ని
టికి నడిమిదొడ్డి కసబా లోగా. ఒక అమలుదారుడు. నిజాము దీను సాహెబు
యీ ప్రకారము రెండు యేండ్లు వుండిరి. ఇంతలోగా విరోధికృతు సం॥ర
ము౦దు. మహారాట్లు నిజాము దౌలావారి ఫౌజులు వచ్చి. యీ రాజ్యం అం
తా శ్రీరంగపట్నం పరియంతరం. పోయి దేశం కల్లోవిల్లి అయి. అందరు దేశ
31 పంచుకొనినప్పుడు హైదరాబాదు. నిజాము దౌలావారికి తాడిపత్రి యల్లలూ
రు. తాదపరి శృంగవోలు మల. వేముల వగైరా తాలూకాలు. అయినప్పుడుత
దతట్టునుంచి. మాయాన్ మియ్యాన్ సాహెబుల వారికి యీ తాలూకాలు యి
చ్చివున్నందున తాలూకాలకు వచ్చిముందుగా నడిమిదొడ్డికి వచ్చి. తమ స్వాధీ
నం చేసికొని మెసా వెంకటపతినాయడు. వెంగప్పనాయడు. కరణం దాసప్పను.
వీరి జమియ్యత్ తలోల సరకు పెంబడిన. వెంటుబెట్టుకొని పోయి. యీ తాలూ
కాలు యేమీవత్తూ తమ స్వాధీనం చేసుకుంటూ వచ్చి కరణం దాసప్ప అయి
దు ఆరు నూర్లు ముంది మియ్యా సాహెబుల పెంబడిన హైదరలో హజరు అయ్యెనా
ళ్లు అయినప్పుడు ముందు పడి. మేహనతు చేసి దయసంపాదించుకొని. నడి
మిదొడ్డి వెంకటుంపల్లె నాయనిపల్లె వృళ్లికల్లు మదిరె పల్లె ఈ గ్రామాలకు నాల్గు
వేల రూపాయలు. చౌధాయియిస్తూవుండగా. ఈ ప్రకారం రెండు. సం॥రా
32 లు. జరిగిన తదనంతరం. దిలావర్ దౌలావారు వచ్చిరి. అప్పుడు ఆరువేల రూపా
యలు యిస్తూవుంటిమి. ఆ మీదట అమీన్ సాహెబు. అరబు గారు వచ్చిరి.
వారి తట్టునుంచి వారి సింగమాజారి వారు వచ్చి యీ తాలూకాలు చేస్తూ

వుండిరి అప్పుడు యెనిమిది వేలరూపాయలు యిస్తూ వుంటిమి. అటుమీ
దట చందూలాలా వారు వచ్చిరి అప్పుడు అదే ప్రకారం యిస్తూ వుంటిమి
విరోధికృతు లోగా. యతిసిద్ధార్థి రౌద్రి. సం॥ పుష్యమాసం పర్యంతరం. మొ
గలాయి. అమలు. అయిన తర్వాతను. కుంఫిణీ అమలు. ఆయెను. రౌద్రినా
మ సం॥రమందు కుంఫుణీవారి తట్టునుంచి కలెక్టరు మనరోలు సాహెబు
లవారు. దేశం అంతా విచారించుకొంటూ. ఆదవానికి వచ్చి. అకడనుంచి
యీ తాలూకాలకు అమలుదార్లను పంపిస్తూ వాండే అనంతపురం తా
లూకాను. తిరుమలరాయ అనే అమలుదారుణ్ని పంపించే నందున. యీప
3 డిమి దొడ్డి తాలూకా. అనంతపురం లోకి దాఖలు. అయివున్నందున. అమలు
దారుడు పిలువనంపించినందున వెంగప్పనాయుడు అనంతపురానను. పోయినం
తలో అమలుదారుని దర్శనం. అయి. రెండుమూడు దినములను తెఖ
పఖలు చేసి చెల్లుబాకీలు అయి తిరుమలరాయుడు. కోపము చేసినాయి
వేలరూపాయలు. బాకీ చేసి రూకపాతికెల. కు తగాదా అంటించి పారా
లోని విపినందున. బేజుబస్తు పశువులు. గొడ్డెలు. అమ్మి మూడు వేలరూ
పాయలు యిస్తిమి. ఇంకా వెయ్యి రూపాయలు. బాకీ వున్నందున. జారుత
గాదా అంటించివుండెను. ఇంతలోగా ఆదవానినుంచి మనరోలు సాహే
బుల వారు. అనంతపురానకు వచ్చిరి. అప్పుడు వెంగప్పనాయుడు. త
నముత సద్దిహనుమంతరాయణిలో కూడా. పోయి పిరియాదు వెళ్ల
యీ వర్తమానం యావత్తూ మనరోలు సాహెబుల వారితో అర్జీచే
యగా. తెప్పగాంతేరుకు తెచ్చి యిట్లా పని యెలచేస్తివి. అని తిరుమల

రావు అమలుదారునికి. తాకీదు పరవానా వొచ్చియుం చియిచ్చి బాకీ పెయ్యి
రూపాయలు మాఫ్ఫు చేయించి. సంవత్సరం ౧కి. రహాతేయినూర్లరు వరహాలు
మొకరరు చేసియిచ్చి ఇందునుమాటుయిర్వై వరహాల జమీను. యెనభై
వరహాలు. నగదుయిస్తూవున్నారు. ఈనగదులోగా చెన్నమనాయని పెండ్లాని
కి సం॥ ౧కి. రహాతి పన్నెండు వరహాలు. పెద్దప్పనాయని పెండ్లానికి. అదేప్రకారం
పండ్రెండు వరహాలు. యీప్రకారం నడుస్తూవున్నది. ఇదిగాక శ్రీ చెన్నకేశ
వస్వామి. అఖండాలు పడితరం. పక్షోత్సవం కార్తీకమాసోత్సవం రథోత్స
వం మొదలుకొని. కుంపిణీ అమలు. రౌద్రి సంవత్సరం పరియంతరం. నడుస్తూ
వుండెను. అటుతరువాత నువాజరత్ మనోరోలు సాహేబులవారు. శ్రీ స్వామి
పడితరదీపారాధనకు నెల ౧కి రహాతి ౧౧॥౦. మూడుమాడలు. నిర్ణయించి
నిపోయినందున. నడుస్తూవున్నది. పక్షోత్సవం. కార్తీకమాసంసేవలు రథోత్స
(39)36 వంనిలిచిపోయెను. ఇంతలో గామనోరోలు సాహేబులవారు. తనైరు అయినం
దుచేత. గాలిమానను కొత్తకరణాలు కొత్తరెడ్లు వచ్చివున్నందున. అర్ధాపేక్షక
తే గాని. దేవతాభక్తి లేశాంశం. లేనందున. నిలిచిపోయినది. వున్నరథం యీవ
త్తుఖేలం. అయిపోయెను. ఉన్నవర్తమానం వ్రాసినాము. ఇదిగాక పూర్వం పె
కటుమ్మనాయకురాలు. కట్టించిన చెరువు మనోరోలు సాహేబులవారు. తా
లూకాల మీద చెరువులు యీవత్తూ. తెగిపోయిన. సం॥రం. అన్నిదుర
స్తు చేయిస్తూవుండి. పెంకటుమ్మ చెరువు మాత్రాన. ఖాసా వచ్చి(స్తూ) చూచి దు
రస్తు చేయిస్తే మాగాణి అవున్నని. అనిరహాతి. అయినూరు వరహాలు.
గంటు కట్టు శిఖా చేసి. ఊరోప్యనాలు ఇనాము తు. వుంచినార మ్యాలవ.

చేయించవలెనని వున్నంతలో వారికి తసైరు. అయినందున. గవాంగనసా
37. హేబులవారు. యీతాలూకాలకు వచ్చినప్పుడు. సీమయావత్తు విచా
రించి యిలో పెఖానాగ్నుడీవి ర్ఘూడా. తెకరాలు చూడగా. యీంద్ది చెరువు
ని మిత్యం. గుంటుకట్టి. అనా. మతువుంచివున్నది. యీచి చెరువు మరమ్మ
తు చేయించే నిమిత్తం. ముతసద్దీని వుంచి. మూడునాలుగు వెలలు. యిటికె
రాయి మన్నులో కూడా. కట్టు కట్టించిరి. యీ అయినూరువరహాలు. ఖర్చు
ఆయెను. వెంకటమ్మ చెరువు పూరా కాలేదు. ఇంతలోగా గవాగినసాహేబుల
వారు. తసైరు అయిపోయిరి. ఆ పని అంతటితోనిలిచెను. యీ వరహాలు అయి
నూరువరహాలు యిచ్చి మరమ్మతు చేయించి. కట్టు రెండు మట్లు నిలువుక
ట్టించి తూము కట్టించి. పని చేయించే సంవత్సరాలకు. వరహాలు అయినూరువ
రహాలు మాగాణి ఫలం అవుతున్నది. ఇదిగాక యీ వడిమిదొడ్డిలో. గ్రామ
ంలో కొండలు వుండే జాగాలలో. యినుము యిసక అన్నది లేదు. సదర
హాగ్రామాలలో భూమినుంచి విభూతి వుత్పన్నం అవ్వేది లేదు. శివడిమిదొ
డ్డి కొండలో. అపురూపమైనవృగజాతులే గాని పక్షిజాతులే గాని వుండేది
లేదు. సామాన్యమైన నెమళ్లు. చిరుతండ్లు వుంటూ వున్నవి. శివడిమిదొడ్డిగ్రా
మం కరణం గోవిందప్ప పాళెగారముల్కి వ్యాపారం పర్యంగా వుండిన వారి వంశీ
కుడు కంచెవపల్లె హనుమంతరాయడు. వీరియిద్దరిలో గోవిందరాయనికి
౭౫. సంవత్సరాలు. హనుమంతరాయనికి ౩౫ సంవత్సరాలు కలదు వీ
రు యిద్దరు తమ పెద్దలు చెప్పిన మాటలు విన్న యీ వల అనుభోగం అయి
న దిన్ని యీ ప్రకారం కైఫియతు వ్రాసినది. వీరి వద్ద తామ్రశాసనాలే కాని వేర

చేనతెకరు తేకాని. యీ మిన్నతెదు హాం.గామాలూయవూ వత్తూస్తావోయెను. నడిమిదొడ్డి మేకావలు లూవ్రాసిన కైఫియతు. ప్రజోత్పత్తినామ. సం॥రం ఆషాఢ శుద్ధ. బుధవారం.

మెసా వెంగప్పనాయడు. జమీందారు నడిమిదొడ్డి. బుజువ్రు.

వెంకటపతినాయని వారి బుజువ్రు

రామప్పనాయని వారి బుజువ్రు

యర్రదిమ్మరాజు చెరువు గ్రామం సవా కట్టిన కైఫియతు వివరము.

పూర్వం మలయాచల పర్వతం. గౌతమ. ఆశ్రమందు. దండకారణ్య భూమి పృథ్వి జలసమృద్ధిగా. వున్నందున. పెనుగొండరాజ్యంనుంచి కర్నాటక గొల్లవాండ్లు. ఆవుల మందలు లూయుకే వచ్చి. యీ పర్వతం యిరుపార్శ్వాలా దొడ్లు వేసుకొని లంమ్మె పుకొంటూ. వున్నదొడ్ల వివరం. ఈ పర్వతానకు దక్షిణం భాగమందు రెండు కోసుల మీద. యిందుకు దక్షిణం. అరకోసు మీద అవిగాని. వేదొడ్డికి పశ్చిమాన. ఒకకోసు మీద గొల్లలదొడ్డి. వేదూదొడ్డికి తూర్పున. అరకోసు మీద. వాబవదొడ్డి యీ గ్రామానకు తూర్పు ఒకకోసు మీద. అచ్చేదొడ్డి యీ మలయాచల పర్వతం వుత్తరభాగమందు ఒకకోసు మీద. యీ మన్నిదొడ్డికి. యీశాన్య భాగమందు. ఒకకోసు మీద. పాడదొడ్డి

ఇందుకుయీశాన్యం అరకోసు మీాద మాదిసేనిదొడ్డియీ గాంవమాన్యపు
డమటిబకకోసు మీాద పోతయ్యదొడ్డి . దొడ్లువేసుకపాలం మేపుకొం
టూవుండగాను. పంపాతీరమందు విద్యారణ్యస్వాములవారు. తపసుచేసిత
పోమహాత్మ్యచేత సువర్ణవృష్టికురిపించగలవారై అకడబకపట్నంనిర్మా
ణంచేయించి సువర్ణవృష్టికురిపించినందువల్ల. ఆపట్నలోవున్నప్రజలుమ
హాభాగ్యసంపన్నులైయుండగా ఆరీతిన కొన్నాళ్లు విద్యారణ్యంవారే ప్రభు
త్వంచేస్తూవుండి. తాముతిరిగి తపస్సుకు పోగలవారై రాజ్యాధికారానకు
హరిహరదేవరాయ. బుక్కరాయలు మొదలయినవార్ని పిలువనంపించి
కృపచేసి రాజ్యాధికారం పట్టాభిషిక్తులచేసిరి ఆ పట్టణం విద్యారణ్యులవారుని
ర్మాణంచేయించిరి గనుక విద్యానగరం అనే పేరుగలిగెను. హరిహరదేవరాయ
46 ప్రభువులవారు రాజ్యంపాలనచేసేకొరకై అష్టప్రధానుల. అష్టసేనాధిపతుల
నిర్ణయించి సింహాసనాసీనులై కొన్నాళ్లు రాజ్యంచేస్తూవుండి రఘునాథరాయలవా
రిని రామచంద్రరాయలవారిని విజయబుక్కరాయలవారిని. పిలిచి రాజ్యంచే
సుకొమ్మని. అనుమతిచేసిరి గనుక అందుకు జేష్ఠులైన రఘునాథరాయలవారిని వి
జయనగరానకు పట్టాభిషిక్తంచేసిరి. ఆరీతిన రాజ్యంచేస్తూవుండగా. రఘునా
థరాయులవారు రామచంద్రరాయలవారిని. పిలిచి రాజ్యం కరతప్పాలుతెమ్మని.
ఆజ్ఞచేసిరి గనుక. అన్నగారి ఆజ్ఞబూన్పున తీక్ష్మరాజ్యానను సేనాధిపతులై తర్లిపో
యిరి. విజయబుక్కరాయలవారిని. పిలువనంపించి రాజ్యాధికారంచేసుకొమ్మని.
సెలవుయిచ్చినందున. బుక్కరాయప్రభువులవారు. అనిన వుత్తరంలోగా ప్రభుత్వ
ముతాచేసిన రాజ్యం. అధికారంచేసినందున. కీర్తిఅంతవలసినదిలేదు. దండకారణ్యం

పాలవ సేయుమని ఆజ్ఞ అయితే నేను సేవకావృత్తిలో వుండగలవాడనని విజ్ఞాప
న చేసినందువల్ల అష్టప్రభులవారిని పిలువనంపించి విచారణచేయగా మగొల
మాత్రమందు నాలుగుకోట్ల రాజ్యం కృష్ణాకావేరిమధ్యమందువున్నదని చెప్పగా
ము ఋషేర్రాయలవార్లు దండకారణ్యపాలన చేయుమని ఆజ్ఞ అయినందున. అను
మతులైన ఋషేర్రాయలవారికి పట్టాభిషేకంచేసి శ్రీ విరూపాక్షేశ్వరుని స
న్నిధానమందు తీర్థప్రసాదాలు ఇప్పించి దండకారణ్యం పాల
న చేయుమని ఆజ్ఞ ఇచ్చిరి. ఆదేశప్రకారం అన్నగారి ఆజ్ఞ బాంధువున కొంత సైన్య
ముదలైనవి తీసుకరాజ్యం విచారణ చేయుచూ వచ్చినవారై వలయాంచల పర్వ
తం పటంతానకు వచ్చి మకాము చేసి విచారణచేయగా ముదా జ్జువేసుక పాలెంపు
పుకొని వున్న గొల్లవాండ్లను చూచి పిలువనంపించి గ్రామాలు కట్టుమని. అను మతి
చేసిరి గనుక తాము డొజ్జువేసుకవున్న జాగాలయందు వుగ్గే వేయించి యిండ్లు
కట్టిరి గనుక బస్తీ అయినందున ఆ గ్రామాలకు డొజ్జులనే పేరులచేతనే గ్రామాలు
47 అయెను. తదనంతరం రాయలవారి ఆజ్ఞ ప్రకారం కొన్ని గ్రామాలు నిర్మాణం అయె
ను. ఈ పటంతమందు గడి కిల్లా కట్టించవలెనని వుద్దేశంచేసి యీ వలయాంచల
పర్వతం వుత్తరభాగమందు రెండుకోసుల మీదవుండే ఒకల్లు అనే గ్రామానకు వుత్త
రాన ఒకకొండమీద కోట కట్టెను. పాయవేసి కొంతకోట కట్టిన వెనుక కొండమీద
మబ్బు ఘమవేదని ఆ జాగా విడిచి వలయాంచల పర్వతం దక్షిణం తట్టు మూ
డు కోసుల మీద నాగసముద్రం కొండకిల్లాకు పాయవేసి కట్టుచూవుండగా గొ
ల్లవాండ్లు యీ వలయాంచల పర్వతం గొత్రమందు తట్టు ఆవుల మేపుచూ
వున్నవాండ్లు కొండమీద వుండే దావలున్నా కొండ వున్నతమున్న చూచివచ్చిరి

మనుముఖ్యమైన పెద్దబోయనితో యీ గొత్తమాత్రముకొండమీద కిల్లాకట్టితే
చెప్పవుండేవి. రాజుతో చెప్పవలెను. అనిచెప్పినందున. పెద్దబోయడుసహా వచ్చిరా
యలవారితో చెప్పినందున చూడవలెననే వుద్యుక్తులై యీ గొల్లవారిని వెంటబె
ట్టుకకొంత్త సైన్యంతో పోయి కొండయెక్కి-చూచి. సాహసంతో షపడి కిల్లాకు అస్తి
డపాయా వేయించి కట్టించిరి బహుషపం దుకనబడినందున. యీ జాగా చూచి
నగొల్లవాండ్లను పిల్చి. బహుమానంఅడుగమని అనగాను. కొడువా బహుమానం
మాకుశాశ్వతంగా వుండవలెను. శాశ్వతంగానడిచేలాగున. స్వాస్థ్యం యియ్యవలెన
ని మనవి చేసుకొన్నందున. పెద్దిగాడిమంటెడ్డి రితము నూర్లు గొల్లవాండ్లమీద.
పెత్తనమునూర్లు వారికిని షర్తు చేసియిచ్చిరి ఈకిల్లాకట్టినకొండ. గొత్తమాత్రముంగ
నుక. గొత్తిదుర్గంఅనిపేరుపెట్టిరి. కిల్లాదురస్తు అయినవెనుకరాయలవారు చూచి
యీపాటి కిల్లా జగత్తునలేదు. అనేలాగునతోచబడినందున జగత్పాటిగుత్తి
అనేపేరునిర్ధారంచేసిరి. అందుకు జనవాడికె గుత్తి అనేపేరుఆయెను. అటుతర్వా
త గుత్తిచుట్టూ గాలిమాలు బస్తీఅయినవెనుకను యీ గాలిమాలలో వున్నగొ
ల్లవాండ్లు. వగైరావారు. యీ గుత్తిదుర్గానకు పశ్చిమం. తట్టి మూడుకోసుల
48 మీద. గడ్డినేళ్లు విస్తారంగా వుండగా. ఆవులమేపబోయియుండగా. వేటవెసాటున
లులు వుండి ఆవులను వుపద్రవం చేసినందున గొల్లవాండ్లు వచ్చి రాయలవారితో మన
వి చేసేవేళకు రాయలవారుమలనోధించి. పులుల సంహారం చేయించవలెననిడ
ద్యుక్తులై సైన్యంతో వచ్చి వేటచాటున మకాము చేసి దిగినందున ఆ వేటకిష
త్తరం తట్టున ఒకతిప్పెవుండగా ఆ దిప్పెమీద రాయలవారు డేరావేయించుకదిగిరి.
ఆ రాత్రి స్వప్నంలోను నేవుది గివుండేదిప్పెకింద నృశింహావిగ్రహం వున్నది. ఆ విగ్రహ

చేయించి మంటపం కట్టించి. దేవునికి ప్రతిష్ఠ చేయించని విపిన స్థైలే. నేరాజ్యానకు
నిరుపద్రవం అవుతూ వున్నది. అని చెప్పినందున. ఉదయాననే అదే ప్రకారం తోచి ఆ
దిన్నె తవ్వించి చూడగా నృసింహ విగ్రహం శిలారూపమై వుండెను. అదే స్థలమందు శి
లామండపం కట్టించి. దేవుని ప్రతిష్ఠ చేయించినారు. యెనుటి మీటున పులులు విస్తా
రంగా వున్నందువల్లను పులివెందుల అని పేరు కలిగె. ఆ దేవునికి పు. తేవి రాయడు అని పేరు క
లిగెను. అక్కడనుంచి పులులను సంహారం చేయించి. యెనుటి గడ్డన గ్రామాలు కట్టిన
వివరము. యీ పులివెందుల రాయదేవళానకు పశ్చిమం ఆట్లు పావుకోసు మీద నా
గెపల్లె. అందుకు పశ్చిమం. అరకోసు మీద. గొల్లపురం. ఆ గ్రామానకు వుత్తరం పావుకో
సు మీద. నవగోపాల వర్తి. అందుకు వుత్తరం పావుకోసు మీద. కొంగనపల్లె నాగపల్లె
కు తూర్పున. పావుకోసు మీద కొత్తగండ్ల. ఈ గ్రామానకు తూర్పున. అరకోసు మీ
ద నర్సాపురం. అక్కడకు అరకోసు మీద. బురుజాల. యీ ప్రకారం. గ్రామాలు కట్టిరి.
గ్రామాలు బస్తీ అయి. యెనుటి సాలున. వర్షమహాసున్నాలు. మాంగాల్లో విస్తారం గాకన
బడినందున. పుల్లెటి మాంగాలి అని పేరు పెట్టినా నాగెపల్లె గ్రామం కేసుబాటే పి యీ
రూకలు గుత్తిదుర్గానకు. చెల్లుతూ వుండెను. ఈ యెనుటి వుత్పత్తి అయివుండేది వివరం యీ
నాగెపల్లె గ్రామానకు ఉత్తరం నాలుగు కోసుల మీద. వేరవలి అనే గ్రామానకు తూ
ర్పున ఒక కోసు మీద బుగ్గ వుత్పత్తి. ఆ బుగ్గ వద్దనుంచె వెంగాలు. నిర్మాణం బుగ్గరామేశ్వ
49 రుడు అనే పేరు గలిగి వున్నది - అక్కడనుంచి దక్షిణాన డబువ జాలబసినే పల్లెకు తూ
ర్పున వెళ్లి. అక్కడనుంచి దక్షిణం ఒక కోసు మీద రామాపురం అనే గ్రామానకు తూర్పు
న వచ్చి. ఆ గ్రామానకు దక్షిణం ఒక కోసు మీద నంకరబండను పశ్చిమాననుండి. అక్క
డకు అరకోసు దక్షిణం కొంగనపల్లెకు పశ్చిమాన. వచ్చి అక్కడనుంచి దక్షిణం అరకోసు

నాగెపల్లె కోడిగుండ్లమడ్డ్వి నడబయిందునకు లింగాలవాగు అనే పేరుగలిగివుండును.
అక్కడనుంచి దక్షిణం. అరకోసు పుతెత్తిరాయని దేవళానకు దక్షిణం. తట్టునవెళ్లి.
అక్కడకు అరకోసుమార్నపల్లెను తూర్పునవచ్చి. అక్కడకు అరకోసు పెద్దాడ్డిగ్రా
మానకు తూర్పునడచి ఆగ్రామానకు దక్షిణం. అరకోసు అనిగాని దొడ్డికి ప
శ్చిమాన వెళ్లి అక్కడకు ఒకకోసు మామిడూరు పడమటు వెళ్లి. ఆగ్రామా
నకు దక్షిణం సాగురూరు గజరామునిపల్లెను. సందున వెళ్లి అక్కడకు దక్షిణం ఒక
కోసు మీద నీళూరు తమ్మళపల్లె మడ్డ్వి వచ్చి. అక్కడకు దక్షిణం. యాడికి తాలూ
కు బట్టూరు మజరా నాగలాపురం. అనే గ్రామానకు దక్షిణాన పినాకినీనదికి సం
గమం అయినది. నాగెపల్లె వద్దనుంచి యిందనుకాపు తియేరు. అనే పేరువాడిక గావు
న్నది. ఈపుతియేరు వచ్చినంత దూరం. పూర్వం గాజులఅవుచూవున్నది గనుక. యీగ్రా
మాలు మొదలు చేసుకే యీ కొన్నిగ్రామాలు వేసి. యిచ్చినందున పుతెత్తి మాగా
ణికి చెల్లె. గ్రామాలు. అని యీమాగాణికి వేరే అధికారమ్ములు నిర్దేశించి. వసూలు.
అయిరూకలు గుత్తదుర్గానకు చెల్లుతూవుండెను. ఈరీతిన బుక్కరాయలకాలా
నకు రాజ్యపాలన చేసిరి. వీరు చనిపోయిన పిమ్మట వీరివంశీకులైన కృష్ణరాయ
లవారు కొంతమంది రాజ్యం చేసి చనిపోయినవెనక. వీరివంశీకుడయిన కృష్ణరా
యలవారు రాజ్యం చేస్తూవుండగాను ధర్మశాసనాలు నిర్దేశం అయిన వివరం.
యీ నాగెపల్లె గ్రామానకు తూర్పునకోసు మీద. మజరా బురుదాల అనే గ్రా
మం వద్ద విఘ్నేశ్వర దేవళం ముందర గరుడస్తంభానకు పశ్చిమాన. పాతిననిలువురా
తికి శాసనం. యీ విఘ్నేశ్వర దేవునికి మిడుతూరు గ్రామం. రాచరాజయ్యను మాళ్లు.
నారపెగోవిందయ్యగారు ధారాదత్తం గాయిచ్చిన శాసనం. శాలివాహనశకవర్షంబు

ఋ. ౧౪౩౯ అగునేటి యీశ్వర సం॥ర. ఆషాఢ శు ౧౦ లు యీనాగెపల్లెకు
50 వుత్తరం కొంగనపల్లె గ్రామం వద్ద గ్రామానకు పశ్చిమానము . . లోను నిలువరాతికి.
వాళ్ళకెన్నడం వేసిన శాసనం వలకలటి మ్మెరుసు గారు మాన్యాలు యిచ్చి వేయించి
న శాసనం. శాలివాహన శకవర్షంబులు ౧౪౪౪ అగునేటి చిత్రభాను నామ సం॥
ర. చైత్ర శు. ౧౫ లు. అని వేసినది. యీనాగెపల్లెకు తూర్పున మజరా నరసాపురం అ
నే గ్రామం ప్రతినామం కృష్ణరాయలపురం. అనే పేరు పెట్టి బాలవర్ణంబులను
అగ్రహారం చేసి యిచ్చిన శాసనం శిలమయి పోయినది. శ్రీకృష్ణరాయలవా
రు చనిపోయిన వెనకే సదాశివదేవమహారాయలవారు. రాజ్యం చేస్తూవుండగా.
ఆయన ధర్మశాసనాలు. నరసాపురానకు ప్రతినామమైన. కృష్ణరాయపురం అగ్రహా
రమందు. విప్రవినోదనలకు నడిచే వర్తనలు విరూపాక్షేశ్వరునికి ధారపోసి యిచ్చి
న శాసనం. గ్రామానకు వుత్తరం సమీపమందు వల్లనిలువరాయికి వేసినది. శాలివా
హనశక వర్షంబులు. ౧౪౭౭ అగునేటి రాక్షస సం॥రం. చైత్ర. బ. ౧౦ యీనాగెప
ల్లెకు పశ్చిమం మజరా గౌరీపురానకు ప్రతినామము అయిన లక్ష్మీపురం గ్రామం పొ
లంలోను మీనువాగు గడ్డన వుండిన్నుండే శాసనం చవిలింపల మాన్యం. శాలివాహ
నశకవర్షంబులు. ౧౪౮౦ అగునేటి కాళయుక్తి నామ సం॥ర. ఆశ్వీజ. శు ౧౫
లు యీ లక్ష్మీపురానకు ప్రతినామము అయిన పాతకా చెరువుకు దక్షిణం. దంగేడుమా
నికొండన. బండకు వేసివుండే శాసనం. నారాయణభట్లువారికి మాన్యం. శాలివాహన
శకం ౧౪౯౦. అగునేటి ప్రమాదీచ నామ సం॥ర. ఆశ్వీజ. శు. ౧౦ లు యీ సదా
శివరాయలవారు. చనిపోయిన పిమ్మట తిరుమలరాజు. అళిరామరాజు.
గారు రాజ్యం చేస్తూవుండగాను వీరి తట్టునుంచి యెరతిమ్మరాజు రాజ్యాధి

కారం చేస్తూవుండి యీ పుత్తేరు మాగాణికి వచ్చి. యీ పుత్తేటి రాయస్వామి దర్శనం
చేసుక. యీ పుత్తేరు చూచి. యీ యేటికి తటాకం నిర్మాణం చేస్తే భారీ చెరు
వు అయ్యేని. అని తెలుసుక రాయలవారికి. విజ్ఞాపన చేసుక. వారి ఆజ్ఞ ప్రకారం.
పుత్తేటి రాయస్వామి. దేవళానకు. పశ్చిమంస సమీపమందు తటాకం నిర్మాణం చే
యించిరి. ఈ చెరువు అయిన పిమ్మట కట్టువేయించినవారు. తూములు కట్టిం
51. చరాదని. చెప్పినందున తూములు కట్టించినవారు. కట్టుకు ఉత్తరం తట్టు వచ్చే.
అంచున వుండే బోడి తూము. తిరుమల రాజువారు కట్టించిరి. ఈ తూముకు
దక్షిణం. హనుమంత రాయస్వామి దేవళం వద్ద వుండే గోపురం. తూము మల్లు అనం
త రాజువారు. కట్టించిరి. యిందుకు దక్షిణాన వుండే గోపురం తూము పెమ్మసాం
ని తిమ్మనాయుడు. కట్టించినది. ఈ తూముకు దక్షిణం మరవ అంచున వుండే.
బోడి తూము బోడుసాని వారు కట్టించినది. ఈ ప్రకారం చెరువుకు నాలుగు తూ
ములు కట్టించిరి. ఇప్పటికి జనవాడికె. తూములు కట్టించినవారి పేరిట వున్న
న్నవి. ఈ చెరువు కట్టించినందువల్ల నీరు ముణుగుడు దాఖలా. అయిన గ్రామాలు.
నాగెపల్లి గోపాలపత్తి కోడిగండ్ల యీ మూడు గ్రామాలు పోయినందున యీ గ్రా
మాలలో వున్నవాండ్లను పిల్చుకవచ్చి. యీ తటాకానకు తూర్పున గ్రామం వునికి
వేయించి గ్రామం కట్టివుంచిరి. గనుక యీ గ్రామానకు యర్రదిమ్మరాజు చెరు
వు అనే పేరుగలిగెను. నాగెపల్లె వద్ద వున్న వెంకటరమణస్వామిని. తీసుకవచ్చి యీ యర
్రదిమ్మరాజు చెరువు గ్రామంలో శిలామండపం కట్టించి ప్రతిష్ఠ చేయించిరి. యీ
రెండు దేవస్థలాలకు. పూజకు. నాగెపల్లెలో వున్న ఆంజనేయులను తీసుకవచ్చి వేట్ట
మీద శిలామంటపం కట్టించి వుంచవలెనని వుండగా. విజయనగరం నుంచి. య

శ్రీ తిమ్మరాయులవారికి. జాగ్రత్తగా రమ్మని. సెలవు వచ్చినందున శిలామయం
టు పంకట్టించే టుందుకు పురసత్తు లేక దారుమయం టు పంకట్టించే దేవుణ్ణి ప్రతిష్ఠచే.
యించిరి. ఈ రెండు దేవస్థలాలను పూజను పాంచరాత్ర బలి వైఖానసుల పూజను విసర్జ
న చేసి. యరదిమ్మరాజువారు. విజయనగరానకు వెళ్లిపోయిరి. అక్కడ యుద్ధప్ర
సక్తిలోను యర్రదిమ్మరాజు. కాలం అయిరి. తదనంతరం తిరుమలరాజువారు.
రాజ్యం విచారించను వచ్చియుండి నాగెపల్లెము జరా. నర్సాపురం. పాలానను వేటు
పోయియుండి. రాత్రి అయినందున వెలిమాదిరి అప్పలాంపల్లి. అడవియం
దు విడిచియుండగా. స్వప్నమందు వారి యిలవేల్పు దేవుడు యిం సల్పిన దేవాల
యం కట్టించి ప్రతిష్ఠ చేయించి నిలుమని చెప్పినందున. అదే ప్రకారం ఆ ప్రాంతి
పావెమెరన. గుట్టకు దేవాలయం కట్టించి తమయిలవేల్పు. తిరుమలదేవరను.
52. అక్కడ నిల్పిరి. తదారభ్యం. ప్రతి. సం॥రం. దేవుణ్ణి నడుపుకొంటూ వుందురు. ఆగుట్ట
కు తిరుమలదేవరబండ అనే పేరువున్నది. అక్కడనుంచి యర్రదిమ్మరాజు చెరు
వునువచ్చి తటాకం చూచి. వెంకటరమణస్వామిని దర్శనం చేసుక దేవుణ్ణి కిరథో
త్సవం చేయించవలెనని ప్రయత్నం చేయించి రథం నిర్మాణం చేయించి వుత్సవం చేయిం
చిరి ప్రతి సంవత్సరం నడిచేటట్లుగా గ్రామాలమీద రథోత్సవానకు వర్షాసనమని
ర్ణయం చేసియిచ్చిరి. ఈ వెంకటరమణస్వామికి ఆంజనేయులను సర్వనైవేద్య దీ
పారాధనలకు స్వాస్తి చేసియిచ్చి అందుకు శిలాశాసనం వేయించివుండేది. కట్టమీ
ద్దున మరవలించున గుట్టకు శాసనంతో. వివాహాన శకవర్షంబులు. ౧౪౫౮. అగునే
టి సిద్ధార్థినామ సం॥ర. మార్గశిర బ ౧౦ లు. యీ యర్రదిమ్మరాజు చెరువుగ్రామంలో
భూపాళ సెట్టి మొదలైనవారు కట్టించిన దివ్య నగరేశ్వరుని దేవాలయం. శిలామయంటు

పంకట్టించి. దేవుడికిప్రతిష్ఠ చేయించిరి. అంగడి చెన్నప్ప అనే ఆయన. కట్టిం
చినది వీరభద్రునిదేవళ్ళం. దారుమంటపం కట్టించి. దేవునిప్రతిష్ఠ చేయించెను.
ఈ దేవస్థళాలకు పూజను జంగంవాండ్లను నిర్వహంచేసి. రాయలవారిసెల
వుప్రకారం. కట్టుకిందమాన్యం యిప్పించిపోయిరి. గ్రామంలో పశువులకు శిశు
వులకు. వుపద్రవం అయివున్నందున. సుంకులమ్మ అనేశక్తిదేవాలయం గ్రా
మానకు పశ్చిమాన దారుమంటపం కాపుదనం వారు కట్టించిరి. ఈ అమ్మవారి
కి పూజ చేసేవాండ్లు పెట్టిబవిజలు ఈ తిరుమల రాయలవారు. చనిపోయి
న వెనక. అళియ రామరాజు వారు ప్రభుత్వం చేస్తూవుండగా. కోనేటిరంగరాజు
వారు. యీ గుత్తిదుర్గం అధికారం చేసిరి. అపుడు అళియ రామరాజుయుల
వారి మీదికి బిజాపురం అల్లిఅబ్దుల్ షాహాబహాదూరు నిజాంషా కుతుబుషా
యీపెద్దలైన పాదుషాలు. అయిదుగురు యేకస్థులై నరపతియయిన రామరా
జువారి మీదికి వచ్చి యుద్ధం చేసి యుద్ధమందు. రాయలవారికి బలం చాలవ
563 చ్చినందున. శిరచ్ఛేదనం చేసి సంస్థానం ముంచిరి. తురుష్కులు పాలెపుళ్ళైనపె
ను గొండ మొదలైన గడిజాగాలు యావత్తు తాకావేసి రాజ్యం వాస్తగలం చే
సుక. యేలుతూవుండగా కొన్నాళ్లు అయినవెనక భాగానగరాన కుప్రతినామ
మైన. హైదరాబాదుకు ఢిల్లీనుంచి బాదుషాహా వారి తట్టునుంచి యీ దక్షిణపాం
తానకు సుబేదారు. తానీషా అనేవారిని నిషర్ష చేసి పంపించినందున. వారు
హైదరాబాదుకు వచ్చి. రాజధాని చేసుకె. దరోబస్తు దక్షిణపాం. తీ. రామేశ్వరం
పర్యంతరం. రాజ్యం చేసిరి. అప్పుడు యీ గుత్తిదుర్గానకు సర్కారు గుత్తియనిపేరు
ర్లు ఉంచి యీ గుత్తిదుర్గానకు కొన్ని పరగణాలు. యేర్పరచియున్నది మా

ముజరాజు చెరువు. అనికొన్ని గ్రామాలువేసియిచ్చిరూకలు సర్కారుకు దస్త్రా
కి చెల్లిస్తూ వుండెను. ఈ రీతిన కొన్నాళ్లు రాజ్యం చేసి తానీషా చనిపోయిన వెనక.
ఢిల్లీ తఖ్తునుంచి నిజా. మల్కే ములుక్. అసబు జ దౌలతు హైదరాబాదు. చేరి ఖుదీ
కర్ణాటకరాజ్యం చేస్తూ వుండగా. కొన్నాళ్లు అయిన వెనక ఆరకాటి పాలెంతానవను.
సాదుల్లాఖాన్ సుబేదారుని వారు. ముకరరు అయి. ఆ రాట లు చేరి ఆ జాగా
ములకు జాగా చేసి రాజ్యం చేస్తూ వుండగా. ఈ చెరువు పరగణా ఆరాటటికి
కేనడుస్తూ వుండెను. ఈ ప్రకారం తురుష్కుల పాలెము వ్యం అయినందున.
చెరువు గ్రామానకు పశ్చిమం. సమీపమందున. మూజగవాత్తెట్టించిరి. అం
దులకు రకవాండ్లు ప్రతి సం॥ రం॥ వారి పండుగదినాలయందున మూజగవా
మునోయి. కితాబులు చదివి. అవేరడనుంచియిండ్లకు వత్తురు. తయ్యార్వోయి
గ్రామానకు. నమూజగవా వుండలేదు. ఈ చెరువుకట్టమీద ఆంజనేయులకు
ఊగాదారు మంటపం కట్టించి వుండిరి. గనుక శిథిలం. అవుతూ వున్నందున.
గ్రామకరణం పద్మప్పలనే ఆయన. శిలామంటపం కట్టించెను. గ్రామానకు ఉ
త్తరపు సమీపమందు. బావి తవ్వించెను. గ్రామానకు పుత్తరం తట్టు దేశాయివెం
కటరమణప్ప. బావి తవ్వించెను. తదనంతరం. వరాజె మయూరా వారు. నబా
బు గిరికి వచ్చి తడపత్కాయం చేసి కొన్నాళ్లు రాజ్యం చేస్తూ వుండిరి. గుత్తి కిల్లా మాత్రం. ఆ
హైదరాబాదులోకి. చెల్లుతూ వుండెను. పాముదిరాటి పర్తి యుంకాకొన్ని తాలూకా
లు ఆ రాటటికిందనే నడుస్తూ వుండెను. ఘండికోట యరదిమ్మరాయని చెరువు
54 కాకొన్ని తాలూకాలు కడప మయాణాదావు ఖ్యాను వారికి నడుస్తూ వుండెను.
ఆ కాలమందు యర్రదిమ్మరాయని చెరువు. కట్టకు దక్షిణం ముకవను సమీపం

దావుత్ నగరం అని గ్రామం కట్టించిరి యర్రదిమ్మరాజు చెరువు గ్రామానకు. కోట కట్టించిరి. ఈ దావూత్ఖానునికి ముగ్గురు కొమాళ్లు. చెంబూమియ్యా ౧. గజ్జిన బాబు ౧. అబ్దుల్ నబీఖానుడు ౧. దావూత్ ఖానుడు చనిపోయిన వెనుక. చెంబూమియ్యా కడప ఘండికోట మొదలైన తాలూకాలు వ్యవహారం చేసెను. ఈ యర్రదిమ్మరాజు చెరువు ఘండికోట లోకే నడుస్తూ వుండెను. తదనంతరం రహమత్ ఖాను. అనే ఆయన షాజు దారికి చేసుకవచ్చెను. వారి అమలులోను యీ చెరువు గ్రామానకు యీశాన్యభాగమందు నాల్లుకోసుల మీద వుండే పెవిగల(?) మంపాళెగాడు. వెంకటపునాయకుడు. కావలి రుసుం మాన్యాలు. కావలెనని. అడిగినందున. యెన్నటికి తేని దియ్యేది లేదు. అని ఆక్షేపణచేసినందున. శరాతు చేసి సమయం. చూచుకవచ్చి గ్రామం దోయించి కోట పడదోయించి. పోయెను. రహిమాను ఖామయ్యా. చనిపోయినందున. ఆయన అల్లుడైన. ఘూశిమియ్యా. వ్యవహారం చేస్తూ వుండి ఆరిగి కోట కట్టించి. మందినిషా ణావుంచి. ఒక. సం॥ రం. వ్యవహారం చేసెను. తదనంతరం కడపవారి తట్టునుంచి. ములవా రరాయడు. రెండు సం॥ రాలు చేసెను. దాడి చర్ల రామన్న అనే ఆయన. వ్యవహారం చేస్తూ వుండగా శక్యావివాహన శకవర్షంబులు. ౧౬౨౦. అగుపోటి శుక్లనామ. సం॥ రం. లోను పోందూరావు ఘూర్పడే వారి ఫౌజు వచ్చి యీ చెరువు గ్రామం యింకా కొన్ని గ్రామాలు దోయించి యీ గ్రామం తేరుకాల వేషి పోయిరి ఈ వర్తమానం కడపవారు విని నెలబేదు అనే ఆయనను గ్రామాలు బస్తీ చేయించెను. అంపించియున్నందున ఆరిగి గ్రామాలు కుదిరించిరి. కడప మయ్యానా దావూత్ ఖాన్ని కొమారుడు. అబ్దుల్ నబీఖానుడు. కొన్నాళ్లు వ్యవహారం చేసెను. ఆయన చనిపోయిన వెనక. ఆయనకొ

మారుడు. గనీమియ్యా చెంబూమియ్యా కొమారుడు మసీదిమియ్యా వీరు
యుద్ధరీతివే దొరలు. అనిగుడ్డిన బాబుకు కుమార్లు లేనందున. వీరిని దగ్గిర వుంచు
౭౭ కొని వ్యవహారం చేసెను. గుడ్డినబాబు చనిపోయిన వెనుక మసీదిమియ్యా గనీమియ్యా
ము చిన్నపసపలె పెద్దపసపల. అనే గ్రామాలు ఖర్చుకు యిచ్చి. రాయబుద్ధ వ్యవహా
రం మసీదుమియ్యా చేసెను: ఈరీతిన కొన్నాళ్లు జరిగిన వెనుక. తమ్ముడైన గన్ని
మియ్యా. తనకు అర్ధరాజ్యం పంచియిమ్మని అడిగినందున ఘుండికోట దగ్గెరనుం
చి. పశ్చిమరాజ్యం గన్నిమియ్యాకు యిచ్చెను. ఈప్రకారం కొన్ని. సం॥రాలు. అయిన వె
నక. ౧౬౭౩. అగువేటి ఆంగీరస. సం॥రంలోను గుత్తి దుర్గం మొగలు హైదరాబాదు.
వారి వట్టున వుండెను. గనుక వారి మంది ఖిల్లామీద ఠాణా వుండి. వొందూరావు ఘోర్
పడే కుమారుడు మురారావువారికి పితూరి చేత. ఖిల్లా ఠాణా వేసియిచ్చిరి. ము
రారాయడనేవారు. యీ గుత్తి దుర్గం ఖాయం చేసుక. దరోబస్తు రాజ్యం తమస్వా
ధీనం చేసుకొనిరి. వారి ప్రభుత్వంలో షావే ఖానుడు. అనే ఆయన యీ చెరువు.
గాజమానకు వారివట్టు నుంచి వచ్చి చూచి గోమంకదణాలు భోజన్నచిన వెం
కటరాయడు మొదలయినవారికి గోమాధికారం యిచ్చియుండె. పర్యాయత
ప్రసన్న మిక్కిరదోత్సవం చేయించమని. సెలవు అయినందున. సాంతనరధం చేసి.
వుత్సవం చేయించిరి. ఆ ప్రభుత్వం వున్నంతలో సావేనారధోత్సవం నడిచెను. శా
లివాహన శకం. ౧౬౯౬ అగువేటి మన్మథ సం॥రంలోను శ్రీరంగపట్నంతట్టునుం
చి హైదరునబాబు సవారి చేసుక వచ్చి. దుర్గం లడాయి చేసి. దుర్గం తీసుక ఠాణా
వేసి లడాయి మొకద్దమాలున్న. రాజ్యం చెబిరాకు అయివున్నందున. కొలుయి
చ్చి రాజ్యం కుదిరించి. అధికారం బాలాజీరాయనికి వారికి యిచ్చి. ఖిల్లాదా

రుకానివుత్తరఖానుని చేసిపంపించి. మురారాయుణ్ణి పట్టుకపోయిరి. బాలాజీరాయుడు.
ఒక సం॥రం. చేసి చచ్చిపోయెను. తరువాత నరసప్పయ్య సుబాదారని చేసుకవచ్చెను.
వారి అమలులో దానివాసు నాగయ్యగారు అమలు. దారిచేసుకవచ్చిరి. వా
రి అమలులోను దేవుడికి రకము. సురాపోయివుండెను గనుక తిరిగినూతన
రథం చేయించిరి. విగ్రహాలు ఉండాంద పాదుతప్పున్నవద్ద గలమంతరణాలుకొని
సమర్పించిరి. శోభకృతు. సం॥రం. పర్యంతరం. నరసప్పయ్య సుబాదారిగి చేసెను.
56 తదనంతరం. బిస్మిరు ఖానుకి సుబాదారి యిచ్చిపంపించిరి. ఒక. సం॥రం చేసెను
యింతలో (శ్రీ)రంగపట్టణంవద్దనబాంబు వచ్చెను. ఆయన కుమారుడు టిప్పుసా
హేబు. అధికారం చేస్తూవుండగా. సైదు మీాను అనే ఆయనకు సుబాదారిగియిచ్చి.
పంపించిరి. ఈ పెరుమపరగణాకు సాంపాహేబుకు. అమలుయిచ్చిరి. వారి అమ
లులోను. నవాబు జగహా ఖిలం. అయివున్నందున. దురస్తు చేయించి గిలావా చేయిం
చెను. లోగా గిలావా వుండేను ~~చి~~ తేదు సైదమీానురాజ్యం. సుబాదారిగి చేస్తూ తా
డిపర్తి తట్టు విచారణకు పోయివుండగా తాడిపర్తి వద్ద మహారాటివారు సర్రం
వచ్చి తాడిపర్తి దోచి సైదు మీానును నరికిపోయిరి తదనంతరం మహమ్మదు అస
రఫు అనే ఆయనకు అనఫగిరి యిచ్చి. అంపించినందున. వారు కొన్నాళ్లు రాజ్యం
చేసిరి. అటు తరువాత జయినుల్లా అబ్దీను. అనఫగిరి చేసుకవచ్చెను. వారి అ
మలులోను. మహారాటివారి తట్టునుంచి. తాంతే అనే ఆయన. సుబాలో వచ్చి
రాజ్యం థారాకోసుక. దండగదాళ్లు పట్టిరి. మొగలాయి తట్టునుంచి. అస
మజంగు బూందావర జంగ యూతావాతఖాను దు వచ్చి గుత్తికి ముట్టడి. దిగి రాజ్యం
లో. వెళ్లిన పెరుగును. దాకొనిపాలాకు. వెళ్లిపోయిరి. విరోధికృతు సం॥రం. రా

రాజ్యానను. చెరువులూ చెను. చెరువులూ చెరువుగాలము ంపూజారులు. రాజ్యం
విడిచిపోయిన పూండిరి. గను చేదెవు జాతి విగ్రహాలు పోయినందున పునఃకరణం.
చిన ఖూజన్న విగ్రహాలు కొన్ని స్వామికి సమర్పించెను. మరికొన్ని. సం॥రాలు. అ
యిన వెనుక కాళయుక్తి సం॥రంలోను. యం. గిరిజు వారు శ్రీరంగపట్నం తీసుకొని
వృషుల్యానమకొట్టివేసిరి. ఈ గుత్తిదుర్గ మెలగలాయింలవు. యిచ్చినందున. వారి
తా॥ అమీను సా॥ వచ్చి దుర్గం దాజాచేసి బందూలాలాను అధికారం యిచ్చి
పోయి. వారి స్వీవహారంలో. చెరువు. హా॥ పాము దిరెం దులాంలూ కాలు దీపకరా
ము అనే ఆయన. చేసెను. రౌద్రి సం॥రం ఆదిరి గియుం గిరిజువారే గుత్తిదుర్గం తీసు
కరాజ్యం చేసిరి. ఈ చెరువుగాలము పొలానను విస్తీర్ణం పేపే వివరం. కాదారంభంగా
ర్లులు. సంజగొత్తి అనగానేవ చేర్లవిస్తీర్ణం. పండేది. ఈ కాదారంభం పొలంలోను
పండే ధాన్యం.

పచ్చజొన్నలు. సజ్జలు. కందులు. వులవలు. పెసలు. అలచందలు
నూవులు. నీరారంభం పొలంకైతె. సూమల సంఖ్య. సూమకు పదహా
లు వుంటలు. వుంట అనగానేయి రువైశేర్లు యీ నీరారంభం పండేధాన్యం. కా
ర్తీకం కేసరి వడ్లు సన్నవడ్లు వైశాఖం వంకవడ్లు. చెన్నంగులు. సన్నవడ్లు యీ ప్ర
కారం పండును.

57 ఈ ప్రకారం వ్రాసిన కైఫీయతు మా పెద్దలు చెప్పగ విన్నంత వ్రాసిన. కైఫీయతు
సహీ.

జొర జన్నదేశ పువాటిలు. నీన ప్పవాటిలు.

సోముడిగలిమంయెవరు. పినాకినీనదియొక్కకైఫియతుస
హాతం.

పూర్వంకలియుగమందు. ద్రావిడదేశమందు. వుత్పన్నమయి. దక్షిణపినాకినీ. అనేనదివుండి. యీనదిలో అగస్త్యమహాముని తనశిష్యులతో గూడా. వచ్చి యీపినాకినీమహానది పారుతూవుండగా. యీనదిలో స్నానం చేస్తూవుండగా. నదివుదకంవుప్పొంగి. మునీశ్వరులు శిష్యులతోగూడా. స్నానంచేసేటప్పుడు. వారిమీదికి విస్తారంగా వుప్పొంగినందున. వారికికోపం వచ్చెనీవుమదించి పరవశంగా మామీదికి వచ్చినందున. యీదక్షిణపినాకినీ అనేనదికి. దుర్గంధివికమ్మని శాపంయిచ్చిరి. అటువలెశాపానకువుందర శాపవిమోచనం యేలాగున అవుతూవున్నది అని మనవి చేసుకోగా. ఆమునీశ్వరులను అంతఃకరుణావచ్చి. నీవుయిక్కడ గుప్తం అయి. నందికొండకుపోయి. అక్కడకేశవస్వామిని గూర్చి. తపస్సు చేస్తే, వారు నీకు ప్రత్యక్షం అయి నందికొండను వుత్తరవాహిని అయి. సామ్యని ఆజ్ఞయిస్తూవున్నారు, ఇచ్చిన పిమ్మట. అక్కడనుంచి వుత్తరవాహిని అయి పోతూవుండగా వలయాచలపర్వతంమీద గోతమమునులు తపస్సు చేస్తూవున్నారు. వారి ఆశ్రమానకు పోయినట్టయితే వారు నీశాపవిమోచనం చేస్తూవున్నారు. అని ఆజ్ఞయిచ్చిరి. అదేప్రకారం యీ దక్షిణపినాకిని. అక్కడ గుప్తం అయి నందికొండను వచ్చెను వచ్చికొన్నిదినములు నందికేశ్వర. కొండలో వుండి కేశవస్వామిని గూర్చి. తపస్సు చేసెను. చేసినత

దనంతరం. ఆ దక్షిణాపినాకినికి. కేశవస్వామి ప్రత్యక్షం అయి. యేమి వరం అ
డుగుతావు. అడుగమని సెలవు యిచ్చినందున యీ దక్షిణపినాకిని అడిగిన
ది. నేను దక్షిణావాహిని అయి పోతూవుండగా. అగస్త్యమహాముని శిష్యులు
కూడా వచ్చి. స్నానానకు వచ్చి స్నానం చేస్తూవుండగా. నేను వుప్పొంగి. అతిశయ
3 ముయినందున. వారికి కోపం వచ్చి. తమకు వుపద్రవం చేయవచ్చునా. అనినా
కు దుర్గంధి అనే శాపం యిచ్చిరి. అప్పుడు నాకు శాపవిమోచనం. యే రీతిన అవు
తూవున్నది. అని మనవి చేసికొన్నందున. అప్పుడు వారు ఆజ్ఞ యిచ్చినది. మీ తావు
కు పోయి మిమ్ములగూర్చి. తపస్సు చేసినట్టయితే. శాపవిమోచనం కారణం అవు
తూవున్నది. అని సెలవు యిచ్చినందున. అదే ప్రకారంగా నేను. తమ సన్నిధికి వ
చ్చి తపస్సు చేస్తూవుండగా. తాము ప్రత్యక్షం అయినారు. ముందర నా శా
పవిమోచనం. అయ్యే కారణానకు సెలవు దయచేయుమని. మనవి చేసికొన్నందు
న అప్పుడు వారు దయచేసి. వుత్తరవాహిని పైపొమ్మని. వరం యిచ్చిరి. అటు
తరువాత. ఆనందికొండలో వుండే. చెన్నకేశవస్వామి పాదములలో యీ పినా
కిని వుత్పన్నమయి వుత్తరానకు వస్తూవుండెను. అప్పుడు వుత్తరపినాకిని. అనే పేరు
కలిగెను. ఈ వుత్తరపినాకిని. నందికొండను బట్టి ప్రఖ్యాతమైన. నందికొండకు యిరువై
4 కోసుల మీద వుత్తరభాగాన అత్రిమహాముని ఆశ్రమం. వుండగా. యీ ఆ
శ్రమానకున్ను నందికొండకున్ను. మధ్యభాగమందు బ్రహ్మతీర్థం వుండగా.
ఆ బ్రహ్మతీర్థానకు వచ్చి. ఆ బ్రహ్మతీర్థంనుంచి వుత్తరభాగాన. అత్రిమహాముని
ఆశ్రమానకు వచ్చి అక్కడనుంచి. తూర్పు రెండు కోసుల మీద. భైరవకోనా
నకు వచ్చి అక్కడనుంచి తూర్పు. ఆరు కోసుల మీద సింహగిరి పర్వతానకు

వస్తూవుండగా. యీసింహాగిరిపర్వతమందు పూర్వంనుంచి సింహాగిరిభట్లు
అనేబాలబ్రహ్మచారుడు తపస్సుకునిలిచి. యీకొండమీదనీళ్లదొనవుండగా. దొ
నలోస్నానంచేసి. తపస్సుకురమ్యంగాకొండవుండినందున. తపస్సుచేస్తూవుండేది. ఆ
సమయమందు. యీసింహాగిరిభట్లు. తపస్సుచేస్తూవుండి. కొండకుతూర్పుభా
గాన. అయిదుకోసులమీద. ఒకవున్నతమైనకొండలోగుహావుండగా. ఆగుహా
లోబుష్యశృంగులు తపస్సుచేస్తూవుండేది. యీప్రకారం సింహాగిరిభట్లు సద
రహోవాటసినకొండమీద. అనేకదినాలు తపస్సుచేస్తూవుండగా. ఆకొండమీద.
5 ఒకరు ద్రుపాదంవుండగా. యీకొండకుపేరు రుద్రతీదీపం అనిన్ని యీసింహా
గిరిభట్లువారు తపస్సుచేసినందున సింహాగిరి అనిన్ని రెండుపేర్లు. కలిగియుం
డగా. నీవుత్తరపినాకినీఆ సింహాగిరికివుత్తరం. అనుకొని. తూర్పుదిక్కు పోతూవుం
డెను. కొన్నిదినములు జరిగినమీదట పరశురాములవారు. అనేకభూసంచా
రం. చేస్తూ యీసింహాగిరిపర్వతానకు వచ్చియీకొండమీదవుండేరుద్రపా
దమున్ను యీసింహాగిరిభట్లువారు. తపస్సుచేస్తూవుండేదిన్ని యీరెండున్ను
చూచి. చాలాసంతోషపడి. కొండకిందకొండకు అనుకొని. తమపేరువుం
డేటట్లుగా. ఒకదేవాలయం కట్టించి. దేవాలయంలో దేవుండ్లు ప్రతిష్ఠచే
సినవివరం. లింగం౧. అమ్మవారిప్రతిమ౧. విష్ణుప్రతిమ౧. యీమూడున్నూ.
పృథక్. పృథక్కుగా. గర్భగృహాలలో ప్రతిష్ఠచేసి వేరలుపేర్లు. రామేశ్వరలింగం
౧ పార్వతీ అమ్మవారు౧ కేశవస్వామి. యీపేర్లుపెట్టిరి. యిట్లాజరిగినమీద
ట ఆసింహాగిరిభట్లువారు. సింహాగిరిపర్వతానకు తూర్పుయెనిమిదికో
సులమీద భూమియందు. ఒకదిన్నెమీద. ఒకరుద్రపాదంవుండగా. అక్క

డుతపస్సు చేసుకొంటూవుండిరి. ఈసింహాగిరి పర్వతానకు క్షేత్రపాలకొం
డని సింహాగిరి పర్వతం అనేపేరువాడుక. కొక అక్షరాలు లోపంచేసి జను
లుసింగరప్పకొండ అనిన్ని యీరెండుపేర్లు కలిగెను. తద్దారభ్య సింగరప్పకొండ.
క్షేత్రపాలకొండ. అనిజనపాఠం వున్నది. ఈక్షేత్రపాలకొండకింద. కొండకు ఆను
కొని గలిమం భారీగావుండెను. ఆ గలిమానకు క్షేత్రపాలకొండ పట్నం అనివాడి
కవుండెను. ఈవృత్తరపినాకిని క్షేత్రపాలకొండకు ఆనుకొని కాలుకోసు మీద
వ్యాసతీర్థం వుండగా. నా వ్యాసతీర్థంలోయీవృత్తరపినాకిని కలిసివుండెను. ఈవ్యా
సతీర్థానకు వుత్తరం. ఆరుకోసుల మీద. ఒకవున్నతమైనకొండవుండగా. ఆకొం
డను మలయాచల పర్వతం. అనిపేరు. మలయాచల పర్వతం మీద. గౌతమఋ
షితపస్సు చేస్తూవుండె. గనుక. గౌతమాశ్రమం. అనిపేరు. ఈగౌతమాశ్రమాన
నుంచి. గౌతమఋషులు యింకాకొంతమంది ఋషులు మొదలైనవారు నందికొం
డనుంచి వుత్పన్నమయి. వృత్తరపినాకినీ అనేనది. యీగౌతమాశ్రమానను దక్షి
ణం ఆరుకోసులమీద. వ్యాసతీర్థానకువచ్చి. కలిసినది. అకటడనుంచి మాతా
వునువస్తూవున్నది. అనిమనసా గౌతమఋషి తెలిసికొని. అసేషఋషులు
సహా గౌతములు. వారుయీ వ్యాసతీర్థానకువచ్చి స్నానం. చేసిరి. యీవృత్తర
7. పినాకినికి పూర్వం. అగస్త్యమహామునిచేతను దుర్గంధి. అనేశాపం అయి. శాపవిమో
చనం నీవు. వృత్తరపినాకిని. అయి. వృత్తరానను పోతూవుండగా గౌతమఋషియీ
వృత్తరపినాకినిలో. స్నానం చేసినట్టయితే. నీకు శాపవిమోచనం అవుతూవున్న
ది. అనియీప్రకారం చెప్పివుండగా. గౌతములచేతయీవృత్తరపినాకినివ్యా
సతీర్థం. కలిసిన. జాగా. కు పావనీ అనేపేరుగలిగెను. ఈవ్యాసతీర్థానుంచి

తూర్పు ఉత్తర పినాకిని పోతూవున్నది. గనుక పావనీ అనే పేరు. ముందర లేదు. ఈ వ్యాసతీర్థానకు. పినాకిని కలిసినందున యీ జాగాయందు. పావనీ అనే పేరు జనపాఠం వున్నది. ఆ ఆశ్రమహాముని ఆశ్రమానకు. జనులు అక్షరాలు లోభంచేసి. కత్తిరముల యీ ప్రకారం. జనపాఠం ఆయెను. తదారభ్యం అదే వాడికె వున్నది. ఈ వ్యాసతీర్థానమంచి. ముందర తూర్పు దిక్కు. పాఠ్యే పినాకినీ నది నలుభై కోసుల మీద. పుష్పగిరి క్షేత్రానకు కలిసి ఆ క్షేత్రము లున్నయీ ఉత్తర. పినాకినికి. చిత్రావతి అనే నది. పాపఘ్ని బాహుదా కుముద్వతి. యీ యయిదు పంచనదులు. సంగమం అయి పుష్పగిరి క్షేత్రాననుంచి. తూర్పు మొమిది కోసుల మీద. శిభపటం అనే క్షేత్రం. మీదు గాను. తూర్పు బహుదూరానకు పోయి ~~సంగ~~ సాగరం లో సంగమం అవుతూవున్నది. తదనంతరం క్షేత్రపాలకొండ. పట్నంలో వుండే ఒక కాపువానికి ఆవుల మంద విస్తారంగా వుండగా. ఆవులు మేపే. కిలా క్షేత్రపాలకొండ. పట్నానకు యీశాన్యమూల కాలు కోసు మీద. వ్యాసతీర్థం మహానదికి. చుట్టూరు. బహుబహు అరణ్యం గా. వుండగా యీ అరణ్యంలో. ఆవుల మంద మేపుక. సంచారం చేస్తూ వుండి. అస్తమానానకు మందలు సహా. క్షేత్రపాలకొండ పట్నానకు. పోయి కాపువాని యింటికి. చేరేది. ఈ ప్రకారం. కొన్నాళ్లు జరిగిన మీదట ఆవుల మందలో. ఒక కపిల. ఆవు. వ్యాసతీర్థం పావనీనదికి. తూర్పు పడిబారల మీద ఒక పుట్ట వుండగా. ఆ పుట్ట మీ
యీ కపిల ఆవు. పొదుగులో వచ్చి. ఆ పుట్ట మీదికి
దికి x కాళ్లు పెట్టుకొని నిలువబడి. ఆ పుట్టలోకి పాలు ప్రవిస్తూ వుండెను. పాలు పుట్టలోకి పోతూవుండెను. ఈ ప్రకారంగాను ఒకనాడు. యీ క్షేత్రపాలకొండ. పట్నంలో వుండే. కాపువాడు తన ఆవులు. అన్నీ పాలు పిండుతూ వుండగా. కోప

మయింకపిల ఆవు. పాలు యియ్యకవుండినందున. యీ కిలారిని కాపు
9 వాడు. అడిగినది. యీ ఒకకపిల ఆవు. పాలు యియ్యకవుండె కారణంయేమి.
అని యీ ప్రకారం కిలారిని చెప్పగా. దండనం చేస్తే నేను యేమిన్ని సర్తుమెగ
గను. ఈ ఆవు పాలు నేను పిండుకొనలాంగలేదు. రెండో వారికిన్ని యియ్యలేదు.
యేమి కారణమో నాకు తెలియదు. అని చెప్పగా కాపువాడు. చెప్పిన మాట
యీదినం మొదలు చేసుకొని యీ యావు పాలు. పత్తా చకరగా అంటించి. వర్త
మానం చెప్పేది. అని. ఖండితముగా చెప్పి. మరునాడు ఆవులు తోలుకపో
మ్మని. చెప్పెను. ఈ ఆవుల మేపే వాడు. యథా ప్రకారం తన ఆవుల మందసహా
తోలుకొని. నిత్యం మేపే అరణ్యానకు వచ్చెను. మరినాలుగు ఘడియలను.
ఆవులు అన్ని తన దృష్టిలో చూడవలెనని ఆవులను చూస్తూ పోగా అన్ని ఆవులు.
మేస్తూ వుండి. యీ కపిల ఆవు. వాసి సతీర్థం పావనేనదివద్దనే వుండెను. పుట్ట మీద నా
లుగు కాళ్ళలోనిలు వబడి. కొన్ని పాలు ప్రవిస్తూ వుండగా. యీ ఆవులు కాచేకి
లారి ప్రత్యక్షంగా చూచి. చేత వుండిన గొడ్డలి పూనుకొని ఆ పుట్ట మీద వుండే ఆ
వును కొట్ట దానికి పోగా. ఆ పుట్టలోనినుంచి మనుష్యభాషలో ఆవును యెందుకు
కొట్టుతావు. కొట్టవద్దు అని చెప్పి. యీ పుట్టలో భూ శ్రీవరాహుని లోవోదె వుద్భవి
10 న్నాను. నాకు ఆహారం నిత్యము న్నా. యీ యావు క్షీరాలు యిస్తూ వుండగా. ఆ
హారం చేస్తూ వున్నాను. ఈ వర్తమానం రాయ జమానిలో చెప్పుమని. ఆ కిలా
రిలో చెప్పెను. ఆ కిలారి ఆ రాత్రి ఆవుల మందలో తోలుకొని. యథా ప్రకారం
తమయింటికి పోయి తమ. ఖామందులో చెప్పెను. అప్పుడు ఆ కాపువా
డు అనినది. నీ మాట నాకు యేమి నిజం. యీ దేవమాటు నాకు ప్రత్యక్షంగా చె

ప్పితే. నేను నమ్మివచ్చును. లేకపోతే నమ్మకూడదు. అని అనుకొని. ఆరాత్రి పం
డుకొనెను. నిద్ర పోతూవుండగా. ఆకాపువానికి స్వప్నంలో వచ్చి. యీభోగేశ్వ
రుడు చెప్పినది. పూర్వమందు. అదిశేషప్రతిష్ఠ చేసివుంచిన. భోగేశ్వరుణ్ణి అనే
కదినములనుంచి. వాసం చేసుకొని. యీపుట్టలో వున్నాను. నాకునేమందిరలే
వుండె. ఆవులప్పైకీ ఒకకపిలధేనువు నిత్యమూ వచ్చి పుట్టమీద. నిలువబడి పా
లుస్రవిస్తూవుండగా. ఆపాలు ఆహారంచేసుకనేను. యీపుట్టలో వున్నాను. నీవువ
చ్చి చూచి. ఋలాయించి తీయించి. తిరిగి. జీర్ణోద్ధారం చేసి. దేవాలయం క
11 ట్టించివుంచమని. చెప్పెను. మరుసనాడు. ఆకాపువాడు యీపుట్టకు వచ్చి.
చూచేవేళకు. పుట్టనదృష్టాంతముగా వుండెను. అప్పుడు గుద్దండ్లు పారలు తెప్పించి
పుట్టలోవ్వించి. ఋలాయించగా. అందులో ఒకమనిషి. ప్రమాణం పొడుగుగల. స
ర్పము చుట్టుకొని. పానికట్టుంప వేశతంగా. అగపడెను. నాకురాత్రి స్వప్నం ద్రష్ట
అయినప్రకారం. నిదర్శనముగా దృష్టమాయెను. అని చాలా ఆశ్చర్యపడి.
ఆవాసతీర్థము పావననదివద్దున. దిన్నెమీద పుట్టలో వున్న. భోగేశ్వరుని
కి కొంచెము. గాయిటికెపెళ్లలో. గర్భగృహము యేర్పరచి. కట్టించి వుం
డెపేసుస్తూవుండెను. ఈలాగున వుండగా. పూర్వపంపాతీరమందు. విద్యారణ్య
స్వాములవారు విజయనగరపట్నం నిర్మాణం చేయకముందు. వుండినమహా
దిరాజులు. ఒకకాలమందు. మార్గవశాత్తు. యీవడకు వచ్చివుండి యీదేవాల
యములో. యీభోగేశ్వరునికి నిరంతరము. సర్పము చుట్టుకొని వుండు
12 గా. చూచి ఆశ్చర్యపడి. అప్పుడు యీజాగా. పావననదివాసతీర్థము. యిట్లా
జాగాన. యీఆదిశేషప్రతిష్ఠ అయిన భోగేశ్వరుడు. వున్నాడు. ఇది ఒకము

జాగ్రు స్థళము. అనియు కట డ. దేవాలయము యింకా. విస్తారముగా కట్టిం
చవలెనని. యోచన చేసి అప్పుడుయుండనిబిచి. గర్భగృహము. అనుకొని.
శుకనాశకం అంతరాళము మధ్య. మంటపము. మహాద్వారము. యీప్రా
కారము కట్టించి. భోగేశ్వరుణికి ఆదిన. పార్వతీప్రతిమ లేనందున. చేత
తనవుత్తరాన అయిదు అడుగుల మీద వొకదేవాలయము కట్టించి. పా
ర్వతీప్రతిమ నిలిపి ప్రతిష్ఠ చేయించి. ఈ యీ భోగేశ్వరుణి దేవాలయాన
కు అనుకొని దక్షిణ భాగమందు. పది అడుగుల మీదను. పూర్వం జనమే
జయులువారిచేతను నిర్మాణం అయివుండిన. విష్ణుప్రతిమ. చెన్నమాధ
వస్వామి. అనే పేరు గలిగిన. దేవాలయము. బలము అయివుండగా అదిన్ని.
జీర్ణోద్ధారము చేసి. కట్టించి చెన్నమాధవస్వామిని ప్రతిష్ఠ చేయించి ఆ
13 దేవాలయానకు. వుత్తరసమీపాన. అయిదు అడుగుల మీద. వొకదేవాలయము.
కట్టించి. లక్ష్మీదేవి అనే అమ్మవారిని నిలిపి ప్రతిష్ఠ చేయించిన పిమ్మట. యి
కట డ వొకగ్రామం కట్టించవలెనని. యోచన చేస్తూ వుండగా. ఆ రాత్రి ఆయ
జమానునికి. ఆదిరాజుకు స్వప్నమందు. ఆదిశేషుడు వచ్చి. యికట డ వొకగ్రా
మం నిర్మాణం చేయించి. గ్రామానకు శేషగ్రంధపురం. అనే పేరు నిష్కర్షచేయ
మని. చెప్పినందున. అప్పుడు ఆదేప్రకారం. గ్రామం కట్టించి. గ్రామానకు శేష
గ్రంధిపురం అనే పేరు. నిష్కర్ష చేసిరి. పూర్వము వ్యాసతీర్థము. పావనీ అనే నా
మం. ఋషి నిర్మాణం వుండెను. ఇప్పుడు శేషగ్రంధిపురం. అనే పేరున్ను. యీపే
రు గీర్వాణ భాష అనుకొని. తెలుగు భాషలో సర్పము సర్వదా లింగాన. చుట్టు
కొని. ముడివేసి కొని వున్నందున. పాముముడి అని చెప్పుదురు. జనపాశం అట్ట

రాలు లోభంచేసి. పాముడి అని వాడుకొంటూ వున్నారు. ఇందుకు గాను మం.
14 సర్వాగ్రహారంగా. బ్రాహ్మణులకి ధారబోసినందున. గ్రామం కొంచెం వున్న
మట్టుకు. సర్వాగ్రహారంగానే యిచ్చిరి. అటుతరువాత యిట్లా కొన్ని దినము
లు. జరిగిన మీదట. పంపాతీరమందు విద్యారణ్య స్వాముల వారు. మూడు
వేలు. సం॥ రాలు. గతకలి అయివుండగా. అకరడబహుల అరణ్యం. తపస్సు చేయ
డానికి రమ్యంగా వున్నదని తపస్సు చేస్తూ వుండి. తపస్సిద్ధి అయి. ఒక ముహూర్త
ము. కనకవర్షము వర్షించెను. తదనంతరమందు ఆ స్థలమందు నగర నిర్మా
ణం చేయవలెనని. స్తంభప్రతిష్ఠ చేసి. నగరం సాంగంగా కట్టించి. ఆ నగరాన
కు పేరు. విద్యారణ్య స్వాముల వారి చేత. నిర్మాణం అయినది గనుక. విద్యానగరం.
అని పేరు గవిని ఆ నగరానకు రాజును నిర్మాణం చేసి వుంచే వరకు కొన్నాళ్లు
విద్యారణ్య స్వాముల వారే నగరంలో వుండె ప్రజలను సంరక్షణ చేసుకొం
టూ వుండి కొన్నాళ్లు జరిగిన మీదట్టు చంద్రవంశకులైన హరిహరరాయ
15. లు బుక్కరాయలు. మొదలయిన వారికి. విద్యారణ్య స్వాముల వారు. కృప
చేసి విద్యానగరమందు. రత్నసింహాసనారూఢుల చేసి పూర్వదక్షిణ పశ్చి
మ వుత్తర యీనాలుగు దిక్కులందు పేరు ప్రఖ్యాతం. అయి. బహు విస్తారం. సేమ.
కు ప్రభుత్వం చేస్తూ యేడు నూరు సంవత్సరాల వరకు. మీరు మీ వంశీకులు సహా.
సుఖంగా రాజ్యభారం చేస్తూ సింహాసనం మీద వుండవలసినది. అని యీ ప్రకారం.
స్వాముల వారు రాయల వారి మీద. కృపవుంచి నగరం రాయల వారి స్వాధీనం.
చేసిరి. (తదారభ్య విద్యానగరం.) యిట్లా కొన్ని సం॥ రాలు. జరిగిన మీద
టు. విద్యారణ్య స్వాముల వారు. కాలం చేసిరి. తదారభ్య విద్యానగరం. అనే పేరు

స్వామి.మహారాజాధిరాజ.రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప హరిహరబు
క్కరాయలు.ప్రౌఢదేవరాయలు.యీప్రకారంబిరుదావళులు.అయి.
ప్రఖ్యాతంగా.రాజ్యభారం చేస్తూవుండగా.ప్రౌఢదేవరాయలవారు.సీమా
ములంవిచారణచేస్తూవుత్తరప్రాంతానకు కాశీపర్యంతరం.యింకా.
ఆవలకొంతదూరంపోయి.అక్కడఒకజాగా.రమ్యంగావుండినందున.
16 చతురంగబలసమేతంగా.అక్కడనేకొన్నిదినములునిలిచి.తదనంతరంబు
కనాడు.ఆదండులోవుండినజనాలలో.యెనుగసంరక్షణచేసే.మహావత్తు.
వానికిఒకనాడు.స్వప్నం అయినదియేమంటే.యీయేనుగనుకట్టివుం
డే.జాగానభూమిలోతుననాలుగుప్రతిమలు శిలారూపకంగా.వున్నవి.
అవితీసి మాదేశానకు.తీసుకపొమ్మని.మీరాజుకుచెప్పేది.అనియీప్ర
కారం.స్వప్నం అయినందున.యీమహుతువాడుఅదేప్రకారం.తమరాజు.
అయిన ప్రౌఢదేవరాయలవారిసమ్ముఖానకువచ్చిస్వప్నం అయినవర్త
మానంచెప్పెను.ఇంతలోయీయెనుగకు.కడుపుసూలవిస్తారంగా.అయెను.
ఈసమాచారాలురాయలవారు.వినియెనుగవుండేజాగాన.దిన్నెకామా
టేలచేతకులాయించి.తీయించగా.భూమిలోతునఒకగొప్పది.శిలా
మంటపంఅగపడి.ఆమంటపములోనాల్గుప్రతిమలు.విష్ణుప్రతిమ
లు.శిలారూపంగావుండినవివరము.రామస్వామిప్రతిమ౧. అనంతగరు
గరుడలక్ష్మీనారాయణస్వామి.౧ మాధవస్వామిప్రతిమ౧.రఘునాయ
కులస్వామి.౧. ఈప్రకారం.అమ్మవార్లలోయుక్తంగావుండినదా.రాయలవా
17. రుఅక్కడనుంచి.తమచతురంగబలంలో ప్రయాణం అయి.తమదేశానకు

రావలెనని. ప్రయాణాచేర వేసి ప్రయాణం. సిద్ధం అయివుండగా. రాయలవా
రికి వళ్లు నిండి. నేవెంబడి యీనాలుగు ప్రతిమలు తీసుక పొవ్వేది. అని చెప్పి.
నందున. అదే ప్రకారం రాయలవారు ప్రతిమలను సహాగించుక తర్లివ
స్తూవుండగా. దక్షిణ ప్రాంతమందు. వలయాచల పర్వతము గౌతమాశ్రమ
ము వద్ద మకాము చేసిరి. అక్కడ ఆరాత్రి రాయలవారికి స్వప్నం అయినది. ఈస్థ
లములో రామస్వామి ప్రతిమకు దేవాలయము కట్టించి. దేవాలయము
లో రామస్వామిని ప్రతిష్ఠ చేసి అక్కడనుంచి ముందర తర్లిపొమ్మని చెప్పెను.
అదే ప్రకారం రామస్వామిని ప్రతిష్ఠ చేయించి. అక్కడనుంచి ముందర తర్లి
వస్తూవుండగా. యీ గౌతమాశ్రమానకు. దక్షిణము ఆరుకోసులమీం
ద వ్యాసతీర్థము పావనీనది. శేషగ్రంధి పురము. అనేగ్రామానకు వచ్చి. యిక్క
డ మకాము చేసినందున రాత్రి రాయలవారికి స్వప్నం అయినది. ఇదిమహా
క్షేత్రము. దక్షిణపినాకినికి పాపవిమోచనం అయిన మహాజాగ్రత స్థలము.
18. గనుక యిక్కడ గౌతమఋషియుంకా. కొంతమంది ఋషులు. మొదలైనవారు.
యీవుత్తర పినాకినిలో. స్నానము చేసినందున ఉత్తర పినాకిని యీస్థలము.
మట్టుకు పావనీ అనే పేరు అయినందున యిది దొడ్డస్థలము గనుక. యిక్క
డ ఒక దేవాలయం కట్టించి. ఆదేవాలయములో. అనంత గజ గరుడ లక్ష్మీనా
రాయణస్వామిని. ప్రతిష్ఠ చేయించి. ముందర సాగిపొవ్వేది. అని స్వప్నమం
దు చెప్పగా. అదే ప్రకారం రాయలవారు. వ్యాసతీర్థము పావనీనది. యీశా
న్యభాగాన యీ ఛైబారల మీద. జాగా రమ్యముగా వుండినందున అదే
జాగాన దేవాలయము నిర్మాణము చేసి. అనంత, గజ, గరుడ, లక్ష్మీ

నారాయణసాష్మిగ. ఈప్రకారము యేకశిలయందు తయిదు విగ్రహాలు
వుండే సాష్మి ప్రతిమను ప్రతిష్ట చేయించి యీ మహాసాష్మికి పూజ
చేసేటందుకు పాంచరాత్రిష్లు. అనగా. బత్తి వ్యాజ్జాజాతి సాత్మబత్తి వ్యాకి
19 జులలోకి. అంతర్భూతము. వీరియింటి పేరు. స్థానం వారు. యీస్థానంవారి దే
19 వుణికి పూజకు నిషర్ష చేసి. యీదేవునికి తూర్పు దీపారాధనకు. నగిరిసుం
చిని షర్ష చేసి ముందర టూర్పు తట్టు తర్లిపోయిరి. తదారభ్యం. యీదేశ
గ్రంథిపురంలో శ్రీ అనంత గజగరుడ లక్ష్మీనారాయుడసాష్మికి జనపాతం.
పరమపదరాజసాష్మి ములనే పేరు వున్నది. మరునాడు రాయలవారు. బిలత్రవ
లోసది గ. ఉత్తరపినాకినీనది గ. ఈరెండునదులు వున్నత మైన. కొండ షేదించి
అథ: పాతాళము గా వుత్తరదిక్కు పోతూవుండగా యీకొండ రెండుభా
గాలగా. వేరుపడివున్నందున. ఈ స్థలానకు ఘండిలవేనా మద్ధ్యంక విగెను
ఆ ఘండిలవే జాగాకు నదీతీరానకు దండుపహాపోయినిగిరి ఆ స్థలమందు పూ
ర్వానకు అగస్త్యఋషులు చేత ఒక లింగము ప్రతిష్ఠలయి. ఆ లింగానకు పేరు.
అగస్త్యఋషదులనే పేరుగలిగి యీ ప్రకారం వుండెను. అగస్త్యేశ్వరదేవాల
20 యము వద్ద రాయలవారు. మకాము చేసివుండి చిలి. అక్కడ రాయలవారికి
స్వప్నం అయినది. ఈ అగస్త్యాశ్రమమందు. ఉన్నత మైన కొండమీంద. ఒక దేవాల
యము కట్టించి. మాధవసాష్మిని ప్రతిష్ఠచేయుమని చెప్పినందున. అదేమే
రకు మాధవసాష్మిని ప్రతిష్ఠచేసి అక్కడనుంచి. సేతుయాత్ర తర్లిపోతూ
ఆఘండికి ఆగ్నేయభాగాన. యిరుపై మైనిమి దికోసుల మీంద. ఒకవున్నత
మైన కొండ వుండగా. ఆ కొండ మీద బుషి ఆశ్రమము వుండి. ఆకొండకిందయి

పాన్యభాగాన ఒకదిన్నె వుండెను. ఆ దిన్నెకు ఒంటి మిట్ట అనే పేరు. ఆ జాగా
నయీరాయల వారు సైన్యముతో కూడా పోయి దిగినందున. అక్కడ రాత్రి
రాయలవారికి స్వప్నం అయినది. ఈ స్థలము బహు క్షేత్రముగనుక యీ
జాగాన దేవాలయం కట్టించి వుంచమని చెప్పినందున. అప్పుడు ఆ ప్ర
కారం. ఆ మిట్ట మీద దేవాలయం కట్టించి రఘునాయకులను. లక్ష్మీసమే
తముగా ప్రతిష్ఠ చేసి వుంచిరి. తదారభ్యం ఒంటిమిట్ట రఘునాయకు
లు. అనే పేరు కలిగెను. అక్కడనుంచి ముందర. రామేశ్వరానకు పోయి. ద
21 క్షిణరాజ్యం మీరించుకొని. అక్కడనుంచి. పెనుగొండమార్గాన విజయన
గర. పట్నానకు ప్రవేశం అయి. అక్కడ కొన్ని సంవత్సరాలు. రాజ్యభారం చే
స్తూ వుండి వారు కాలం అయిపోయిరి. అటుతరువాత నువారి వంశీకులు. విజయబు
క్కరాయలవారు రాజ్యభారం చేస్తూ వుండగా వారి తట్టునుంచి యీ పెన్నమాగాణి
వ్యవహారం చేసేదానికి సంపటులతిప్పరాజయ్యగారికి నిష్కర్ష చేసి పంపించి. యుండగా
ఆ సంపటులతిప్పరాజయ్యగారు. పాముడి పెన్నమాగాణికి. చేరి వ్యవహారం చేస్తూవుండి. కొన్ని
సంవత్సరాలు గడిచిన పిమ్మట పాముడి గ్రామం నింపు చేసి యీ గ్రామానకు అనుకొని
దక్షిణభాగము సమీపాన ఒక దారు మండపం నిర్మాణం చేసి. ఆ మంటపములో ఆంజనేయ
స్వామికి. శిలావిగ్రహం ప్రతిష్ఠ చేసిరి. ఈ పాముడి గ్రామంలో వుండే భోగీశ్వరుడు. చెన్న
22 మాధవస్వామి. పరమపదరాజస్వామి యీ మూడు దేవుళ్లకు వుత్సవ విగ్రహాలు చేయిం
చి. సంవత్సరానకు భోగేశ్వరులకి వైశాఖశుద్ధ మొదలు చేసుకొని పౌర్ణమాస్య పర్యంత
రం బ్రహ్మోత్సవం చేయించేది రథోత్సవానకు పాముడి గ్రామానకు. యీ పాన్యభాగాన ఒ
కకోసు మీద తంబళ్లపల్లె అనే గ్రామం సర్వమాన్యంగా యిచ్చి వుండిరి. కడమారెడ్డి దే

వస్థానాలకు. ఫాల్గుణమాసం చైత్రమాసం. రెండు మాసాలయందు. రథోత్సవాలు
చేయించెది. ఇందుకు కట్టెళ్ళు. రథోత్సవానకు వగిరి నుంచి నడిపిస్తూవుండిరి. చెన్నమా
ధవస్వామి దేవాలయము ముందర. పది అడుగుల మీద ఉమార్చునగలు ధ్వస్తంభం అంచు
నవల్లరాతికి వాశెతన్నడము. అక్షరాలలో శాసనం వేయించినారు. అందులో శాలివాహ
నశకం. ౧౦౩౩ అనివాలసివున్నది. ఈప్రకారం సంపటులవప్పరాజయ్యగారు. పాముడికిప
శ్చిమాన అరకోసు మీద. అడవిప్రాంతంగా. ఆ అడవిలో పూర్వం. జనమేజయులు చేతను
ప్రతిష్టఅయిన చెన్నకేశవస్వామి దేవాలయం శిలమయి వుండగా యింకా ఒకయీశ్వర
23. దేవాలయం. ఈప్రకారం రెండు దేవాలయాలు. శిలమయి వున్నందున జీర్ణోద్ధారం చేసి
ఆదేవాలయం చుట్టూ వుండిన చెట్లు నరికించి పూజాపునస్కారాలకు నిషర్ష చేయిం
చి. అక్కడ ఒక చిన్నగ్రామం. కట్టించవలెనని. యోచన చేసియుండగా బహునాళ్ళనుం
చియీయడవిలో వాసం చేసుకొనివుండె కొపివేకొంబానాయుడు అనేబోయవాన్ని పిలి
పించియీదేవాలయానరు పశ్చిమాన అడివినరికించి. ఒకచిన్నదిగా గ్రామం యేర్పరుచు
కొని. నీజీవనానికి మార్గం చేసుకొని కృషిమూలకం గావుండేది. అని సెలవుయిచ్చిరి త
దనంతరం. ఆనుంబప్పనాయుడు. అనే బోయవాడు. అడివినరికించి తనజనాన్ని దగ్గరవుంచు
కొని పదియిండ్లు కట్టించి. ఆ అడవిలో నివాసం చేసుకొని యీకేశవస్వామిని బోయవాం
డ్లమనిలవేల్పుదేవుడు అని. కొలుస్తూ వుండిరి. ఇట్లా కొన్నాళ్ళు జరిగిన మీదట యీపా
ముడి. జనులు యీ అడివిలో వుండే చెన్నకేశవస్వామిని పల్లె చెన్నరాయడు. అనివాడుకొం
24. టూవుండిరి. ఈపాముడి గ్రామానకు వుత్తరం. కాలుకోసు మీద ఒక చెరువు నిర్మాణం చేయిం
చిరి. ఇట్లా కొన్నిసంపటులప్పరాజయ్య కొన్నిపం॥ వుండెను. తదనంతరం యీ ఆరువు
లరాజుపెన్నపాముడి మాగాణికి వ్యవహారం చెస్తూవుండి. తన పేరయీ పాముడి గాలను

చెరువుకు వుత్తరం సమీపాన ఒక గాలివం నిర్మాణం చేయించి ఆ గాలివానకు పెరుతి
రుమల రాయ. లరాయ పురం. అని పేరు వుంచెను. ఈ తిరుమల రాజ సంబంధీకులైన రాఘు
వరాజు అబ్బరాజు కొమ్మరాజు వీరుముగ్గురు యీ తిరుమల రాజు వద్ద ముఖ్యస్తులై
యుండి. యిట్లా కొన్నాళ్లు జరిగిన మీదట తమతమ పేర శాశ్వతంగా వుండవలెన
ని యోచన చేసి యీ పాముడి గాలివానకు వుత్తరం. చెరువుకు పడమర సమీపాన
గాలివం నిర్మాణం చేసి. గాలివానకు పడమర సమీపాన. ఒక కుంట కట్టించి ఆ గాలి
వానకు కుంటకు సహా. రాఘవరాజు పల్లె రాఘవరాజు కుంట అనే పేరు పెట్టెను.
ఈ రాఘవరాజు పల్లెకు తూర్పున. మీపాన ఒక కుంట కట్టించి ఆ కుంటకు పేరు అబ్బ
౬౮ రాజు కుంట. అనే పేరు వచ్చెను. పాముడి గాలివానకు వాయువ్యమూలను సమీపాన
బ్రకరూరుకు. యీ పాముడి గాలివంనుంచి పోయ్యే మార్గాన అరకోసు పర్యంతరం. పాలు
వనం వేయించి. ఆ వనానకు పేరు కొమ్మరాజు వనం అని పేరు వచ్చెను ఈ ప్రకారానకు.
తమతమ పేర శాశ్వతముగా వుండవలెనని ధర్మం చేసినారు. ఈ పాముడి గాలివానకు
ఆనుకొని యీశాన్య భాగమందు ఒక దిన్నె వుండగా దిన్నె అంటున్న భూమిలో ఒక శక్తి గ
ద్దెం గావుండెను. ఈ ప్రకారం అనేక దినాలు. వుండగా. ఒక నాడు యీ పాముడి గాలివం
లో వున్న ఒక కాపువాడు. అన్న. ఆయన దున్నుచేస్తూ వుండి. ఆ భూమి దిన్నె చుట్టూరు భూ
మి. దున్నుతూ వుండగా. మడక కారు భూమిలో కిపోయి. శిలకు తగిలి శిలకొంచెం చిలి
ఆ కర్రుకు అడ్డం పడినందున దున్నుతూ వుండే మనిషి ఆ దున్నే పశువులు సహా [illegible]
మండేముకు [illegible] కాండా యొక ప్రకారంగా రక్తం కటా అకండనే నేలకు పడె
ను. పశువులు అప్పుడే చచ్చెను. ఆ మనిషి మూర్ఛపడి వుండగా ఆ సమాచారం యీ పా
ముడి గాలివంలో వుండే జనాలలో ఒకరు చూచి. యీ పడిన మనిషి యింట్లో చెప్పగా

పరజనులు మనిషియొంటివాండ్లు జనాలున హావచ్చి చూస్తూవుండగా. ఒక జనం మీం
దఆవేశం వచ్చి చెప్పినది. నేను బహు దినాలనుంచి. యీ వురజ్వేములో శక్తిరూపముగా
వుండి కొన్నాళ్ళు పూజతీసికొని తదనంతరం భూమిలో శిలారూపంగా వుండియు
వుండుగాలమంని రాళ్ళతోం అవుతూవున్నదో అప్పటికి ఆగాలమం జనాలల్లో సేవతీసుకోం
యీవుండవలెనని. మనస్సులో యోంచన చేసుకొనివుంటిని. ఇంతలో గాలములు నిరాళ్లతోం అ
య్యినిన్ని నన్ను యెవ్వరూ సేవ చేసినవారు కారు. ఇప్పుడు యీ స్థలములో కాపువాండ్లు దు
న్నుతూవుండగా భూమిలోనుంచి శిలరూపకంగా మనిషి దృష్టికి తేనబడినాం. ఆవ
రాసకూరం దుప శువులనుతో సికొంటిని. ఇక మీద దేవాలయం కట్టించి నా పేరు పాము
దెవ్వమ్మతని పేరు పెట్టుమని. యీంచి విన శిలను. దేవాలయములో ప్రతిష్ఠ చేసికొలు
27 వుమని చెప్పెను అదే ప్రకారం. జనులు దేవళం కట్టించి. కొలుస్తూవున్నామని పాలె
ష్ఠన చేయగా. ఆ క్షణమందే మూర్ఛపోయిన మనిషి లేచి శానాపి ద్రుపోతినది. జాగ్రు
తపడెను. ఇట్లావుండగా పురజనులు. అక్కడనే దేవాలయం కట్టించి. పాముదెమ్మ
మన్నా. ఆయమ కుపశ్చిమం. చౌడేశ్వరీ ఆవేశక్తిని. దారువిగ్రహంములో ప్రతిష్ఠచే
సి. సేవచేస్తూవుండిరి. పాముదెమ్మ ముందర. మహిషాసురమర్దని. అనిప్రతిమవున్న
ది. తదారభ్యం. శక్తిపాముదెమ్మ చౌడేశ్వరి. యీప్రకారం పేరు అయినది. ఆ పాముదెమ్మ
కు పూజచేసేటందుకు శూద్రజాతిలోను తెలుగబలిజవాండ్లను. నియర్చ చేసివుంచి
రి. వాండ్లయింటి పేరు. గదావాండ్లు. యీ వర్తమానం. యీ పెన్నమాంగాణి వ్యవహారం
చేస్తూవుండేటిరుమలరాజు అయ్యగారు విని ఆ పాముదెమ్మ చౌడేశ్వరికి మాన్యం
ఆదివ్వైబుట్లూరూవుండిన భూమియిచ్చినారు. ఈప్రకారం కొన్ని సంవత్సరాలు గడిచినవి
దట్టిబుట్లూ పట్లూగామాలు విస్తారమయి. యీ మాంగాణిగుత్తిసీమలోకి చెల్లు

28 యుండెను అప్పుడు. ఈపెన్నమాగాణికిన్నీ ఈపెన్నమాగాణికి వుత్తరం. ఆరుకోసుల
మీద. గౌతమాశ్రమానకు ప్రతినామమయిన గుత్తిపేమకుసహా. గ్రామాలుకావా
డేనిమిత్తం మన్నెకావలి అంటే గ్రామాలలోనేల కావలివాళ్లు ఉపద్రవంలేకుండా చో
రభయంలేకుండా పరరాష్ట్రభయములేకుండా రాజువారికి కొలువులో హాజరుగా
వుండి. తమమాన్యాలువర్తనలు అనుభవిస్తూ వుండి. తమపనిపాటులలో. జాగ్రతగావుం
డవలెనని యిందునిమిత్తం. మన్నెకావలి అని. నేమకంచేసి యిచ్చినది. జెన్నెవీరభోగినాయ
డుకొమాళ్లు. జోగినాయడు జకార్లనాయడు. అన్నచెన్నమనాయడు. జోతినాయు
డు. ఈనలుగురున్నూ ఒకతల్లికొమాళ్లు. వీరు పాలయాకళి అచ్చుత గోత్రంవాండ్లు వారి
కి మన్నెకావలి. నేమకంచేసి యిచ్చిరి. పాముడిగ్రామానకు మాన్యాలు వర్తనలు. సహా అను
భవిస్తూ వుండి. పాముడికి పశ్చిమాన. ఆరుకోసుల మీద. వురిపికొండ అనే స్థలమందు.
నివిచివుండి. పైనవ్రాసిన జాగాలయందు. విచారించుకొంటూ వుండిరి. ఈప్రకారంకొన్ని

29. సం॥రాలు. విజయబుక్కరాయలవారు రాజ్యభారంచేస్తూ రాయలవారితట్టునుం
చి. యీపెన్నమాగాణికి వ్యవహారం చేసేవారు వచ్చి. కొన్నిసంవత్సరాలు వ్యవహారంచేసి.
యింతలో రాయలవారు కాలం అయినందున. రాయలవంశీకులు రాజ్యభారంచెయ్
చేస్తూ వుండి. కొందరు చనిపోయినవెనుక కనురాయలవంశీకులైన కృష్ణరాయలవారు.
రాజ్యభారంచేస్తూ వుండెటప్పుడు. రాయలవారు యీపెన్నమాగాణిలో చేరినగ్రా
మాలలో. పాముడి గ్రామం౧. పాముడికి వాయువ్యభాగాన ఒకటిన్నరకోసుమీ
ద. దేవరపల్లె౧. పాముడి పశ్చిమాన కోసుమీద నెమ్మెపల్లె౧. ఈమూడు గ్రామాలు.
గ్రామమ్ములనుపిలిపించి. ఉపసంపించి. మీమూడుగ్రామాలపొలములలో. గ్రామం౧
కి. యిరువై గొరుతులు మూడుగ్రామాలకున్నూ. అరువై గొరుతులభూమిని

పరీక్ష. గరితెడుభూమి అంటే. సూర్యోదయం దగ్గరనుంచి అస్తమయందను
౩౦. క ఒక గొర్రెలో విత్తనాలు. పత్తిలో ఆవిత్తనానకు పకారశేషా. యిందుకే గొరితెడు.
అనే సంకేతం. ఈ గొరితెడు భూమి వృత్తమ భూమి. అయితే కాలాను సారం. ఆర్ద్రేవర్షా
శవరుషాలు తక్కువపడకుండా. పయిరు చక్కగా పండినట్లు అయితే. గొర్రెకి యిరు
వై తూములధాన్యం. పండేది. తూముఒకి పదహారు మూతలు. మూఒకి పకారశేష.
యిరువై తూములను పకారశేషాలం. యిది వృత్తమ భూమి. అయికాలకాలా
అకేపాలు
వకువరుషం వచ్చినట్లు అయితే. యీప్రకారం పండేది. వరుషం తక్కువ అయితే. అర్ధం
మధ్యమం అధమం భూమి అయితే పాలికేపాలు పరతపాలు. అయ్యేది.
~~అకేపాలు~~. అయ్యేది. కనిష్ఠభూమి. అల్పై అధమ భూమి పాముడి పొలిమేర. పాముడికివా
యువ్యభాగాన. పశ్చిమం సహా అరకోసు మీద. పొలిమేరన. యిరువై గొరుతులభూ
మి విందువాయువ్యభాగాన. అరకోసుమీద. దేవరపల్లె పొలిమేర. భూమి గ్రామం.
దక్షిణం వెమల్లెపల్లె పొలిమేర భూమి. గ్రామం. యీప్రకారం. మూడు పొలిమేర
ల భూమి. అధమ భూమి. పొలిమేరన అరణ్యము అయివుండగా ఆ భూమి అగ్ర
౩౧. హారం చేసి. యియ్యవలెనని. గ్రామస్తులను విచారించగా. మంచిది. అని మూడుగ్రా
మాలు పొలిమేరను. అరువై గొరుతుల భూమి. అగ్రహారానకు నిష్కర్షచేసి యి
చ్చిరి. అప్పుడు పైన వ్రాసిన మూడు గ్రామాల పొలిమేరను. అడివి వుండగా. ఆ అడివి నరికించి.
రాయలవారు నూతనంగా అగ్రహారం. పాముడి గ్రామంలో వుండే. పంచాంగం జోస్యం (శ్రీ
వత్స గోత్రులైన. ఆపస్తంభ సూత్రులైన యజుశ్శాఖాధ్యాయులైన. గొల్లపల్లె చిట్టి
భట్లు జోస్యుల వారికి కొ. అరణ్యము ధారాగ్రహీతముగా. దత్తము చేసి యీమూ
డుగ్రామస్తులను. ముందరికి అగ్రహారంవారి మీద వ్యవహారం చేయకుండా ఖండి
తం చేసి. అగ్రహారం వడిచేటు ఖుగా. నిష్కర్షచేసి యిచ్చిరి. ఈ చిట్టి భట్లు జోస్యుల

వారికి కొమారుడు తిరుమలభట్లువారు. కలిగిరి. ఇట్లా కొన్నాళ్లు జరిగిన మీద
దటు యీ తిరుమలభట్లువారు విద్వేత్తు యరుదు ఘట్టివారు. అయి పాముడి గ్రామ
పంచాంగం అనుభవిస్తూవుండి యీ అగ్రహారం అయిన అడవి. యావత్తు నరికించి
32 నాల్గు పార్శ్వాల పొలములకిరుదు చేసి గ్రామం నూతనంగా కట్టించి గ్రామానకు పేరు. త
న పేరిటు తిరుమలపల్లె అని పేరువుంచ్చెను. ఈ తిరుమలభట్లువారికి పేరు. జనులు తిప్పా
భట్లు అని వాడుకొంటూవుందురు. మొదటి పేరు తిరుమలభట్లు. రెండో పేరు తిప్ప
భట్లు. ఈ రెండు పేరులువుండినందున. అగ్రహారం. అయిన తిరుమలపల్లెకు. తిప్పయ్య
పల్లె. అని పాఠం ఆయెను. తదారభ్యం తిప్పయపల్లె అనే పేరు. గ్రామానకువున్నది. ఈ తిప్ప
య భట్లువారు. అగ్రహారం అయిన తిప్పయపల్లెలో గ్రామంలో హనుమంతరాయప్రతి
ష్ఠ చేసివుండిరి. ఈ ప్రకారం అగ్రహారం. అనుభవిస్తూవుండిరి. రాయలవారు యింకా కొ
న్ని అగ్రహారాలు. కొన్ని జాగాలు చేసియిచ్చినారు. ఇట్లా వుమ్మడి మూడు సం॥రాలు
రాజ్యభారం చేస్తూవుండగా. ఈ పాముడి గ్రామంలో జనులకు గాలి వుపద్రవం చేత జ
నులకున్ను యింకా పశుజాతి మృగజాతికిన్ని. మొదలైనవాటికి వుపద్రవం పట్టి జనులు.
పశువులు సహా చస్తూవుండగా. ఒక దినం యీ పాముడి గ్రామంలో. పూడిన జనాలలో
33 ఒక స్త్రీమీదికి ఆవేశం వచ్చి చెప్పినది. నేను బహుకాలం నుంచి ఆహారం లేకవున్నాను. ఇందు
నుంచి యీ గ్రామంలో జనులకూ పశువులకూ. ఉపద్రవం చేస్తూవున్నాను. నేనువుండే జాగా.
యీ పాముడి గ్రామానకు ఆనుకొని దక్షిణ దిక్కు పినాకినీనది వద్దున. ఉత్తర పార్శ్వం భూ
మిలో గుప్తంగా శిలారూపకంగా వుంటూవుంటూవున్నాను. నాకు వెలపటికి ఆహారానకు.
బలియిచ్చి సేవచేస్తూవుంటె గ్రామంలో జనులకు. పశువులకు నిరుపాధిగా వుంటూవున్నా
ను. అనియీ ప్రకారం. చేసినా పేరుమువాళ్ల మ్మ. అనియీ ప్రకారం తెలిసి భూమి

నుంచితే వి. బలియిచ్చికొలుస్తూవుండేది. అని ఆ ప్రకారం చెప్పెను. ఆ మరసనాడు పా
ముడి గ్రామం జనులు. చెప్పిన ప్రకారానను. పినాకినీ నదివద్దునప్పోయి తవ్వి చూడగా అ
దే ప్రకారం. శిలారూపంలో శక్తి ప్రతిమవుండినందున అదే ప్రకారం వెలపటికి తీ
సి కొన్ని పోతులు. కొన్ని గొఱ్ఱెలు బలియిచ్చి. ఆ జాగాను. దేవాలయం దారులో. మిద్దె
కట్టించి కొలుస్తూవుండిరి. అప్పుడు గ్రామం జనులకు పశువులకువుపద్రవం. లేకుండా.
34 స్వస్థం అయి. గ్రామం నిండువుండెను. ఇట్లా కొన్నాళ్ళు జరిగిన మీదట. కృష్ణరాయల
వారు. పెనుగొండలో. రాజ్యభారం చేసి ప్రజసంరక్షణ చేసి. శాలివాహనశకవర్షంబులు
౧౩౪౭ అగునేటి. తారణనామ. సం॥ రము౦దు కాలం చేసిరి. అటు తరువాత వారి అ
ల్లుండ్లు. అయిన అళియ రామరాజు. తిరుమలరాజు గారు. రాజ్యభారం. చేస్తూవుండిరి
ఇట్లా కొన్నిదినములు. జరిగిన. మీదట. అప్పుడు యీ పాముడి గ్రామంలో వుండిన క
రణము. విరుపరాజు. కొండప్ప అనేవాడు. కరణీకతనం చేస్తూవుండగా తనపేర ఒకగ్రా
మం కట్టించవలెనని. యోచనచేసి. పాముడికి వుత్తరం. ఆరుకోసుల మీద. కాలాపురం పొలి
మేర సమీపాన గ్రామం సెత్తం. పేరుపరచి వురుమువేయించి. గ్రామం కట్టించి. ఆ గ్రామా
నకు తనపేరు. కొండాపురం అని వుంచెను. పాముడి గ్రామస్తులు. అంటే రెడ్డి కరణాలు.
పాముడి గ్రామానకు. తూర్పు ఒకపరువున్నర మీద. కొండూరు. అనే గ్రామంవుండగా
35 ఆకొండూరుకు. పరమటుకాలుకోసులో పాముడి పొలిమేరను. ఒక గ్రామం కట్టించి. ఆ
గ్రామానకు. పేరు క్ష్మేష్ఠాపురం. అని తనయిష్టదైవం. పేరుపెట్టిరి. ఇట్లా కొన్నాళ్ళు జరిగిన
మీదట వర్షాలు విస్తారములుగా వచ్చి. చెరువున నీళ్ళు నిండియుంకా మెక్కువగా. పెళ్ళపా
రి. నిర్వహించలేక. చెరువుకట్టు తెగిపోయెను. తదనంతరం చెరువును. బలం లేక నీళ్ళు
చెరువులో వుండనేక కట్టుపోయినందున. పాముడి భూమికి గ్రామాలయుం దున్నీళ్ళు

బలంబాలకాతేవుండెను. గనుక అప్పుడుయీగ్రామస్తులు. రామరాయలవారితో
గ్రామంలోనీరారంభం. ఆదరవులేదు. అని చెప్పినందున. రాయలవారు. పెన్నానదిలో కాలు
వతవ్వించమని. సెలవుయిచ్చిరి. అప్పుడుయీగ్రామస్తులుయీగ్రామానకు. ఒకకోసుమీ
ద. పరమతు. వేంకిరాజు కాలువ. అనే గ్రామం పొల్లాలోనున్న నదిలో తవి పెరతవ్వి. ఆ ద
నుంకాలువ తవ్వకువచ్చిరి. కాలువతవ్వించినతరువాత. నీళ్లుపారుతూవుండగా. కాలు
వకిందనీరారంభము. మాగాణి ఆయెను. ఆకాలువను విస్తారముగా. భూమికినీళ్లుపా
36 రుతూవుండెను. గనుక పెద్దకాలువ అనే పేరు పెట్టిరి. ఇట్లాకొన్నాళ్లు రామరాయలవా
రు రాజ్యభారం విచారించుకొంటూవుండగా వారిమీదికి తురుష్కులు. బిజాపూర అ
ల్లీ ఆదలు షాహా బిరుదు నిజాము. షాహా బు. తబహాటో. షాలు అయిదుగురు కూడిమే
కస్తులయి. యీనరపతి అయిన. రామరాయలవారిపైనవచ్చి యుద్ధం చేసి యుద్ధరం
గమందు. రామరాయలవారు నిర్వాహకం కాక యీపాదుషాహాలు చేతికి పట్టుబ
బడి. చికిలనందున యీపాదషాహాలు యీరామరాయలవారిని. తలకొయకో
సుకొని రాయలవారి సంస్థానంమునుంచి. తురుష్కులు పాలము చ్చేమయి. పెనుగొండమొ
దలైన. జాగాలలో. తురుష్కులదొరలు పదిరాజ్యం. విచారిస్తూవుండిరి ఇట్లాకొం
న్నాళ్లు జరిగిన మీదట. బాగానగరుకు ప్రతినాయమైన. హైదరాబాదుకు. ఢిల్లీపా
దషాహావారి తట్టునుంచి. బాగానగరం. హైదరాబాదు యీదక్షిణపాంతాల
కుసుబేదారు. ఖాంసాహెబ్ అనేవారిని విధరుష చేసి పంపించివుండగా వారు హై
37 దరాబాదుకువచ్చి హైదరాబాదులో రాజధాని చేసికొని. దరోబస్తు దక్షిణపాంత
రామేశ్వరం పర్యంతరం. రాజ్యభారం చేస్తూవుండి ప్రజసంరక్షణచేస్తూవుండ
గా. అప్పుడుయీగోత్రమాత్రమానకు ప్రతినామమైన గుత్తిసర్కారు అనియే

వుడి యీగుత్తికింద యీపెన్నపావుడి మాగాణి అనే పేరు పోయి పరగణాఅనే
పేరు. గుత్తి సరకారులోకి చెల్లుతూవుండెను. ఈప్రకారం చెల్లుతూవుండగా అప్పు
డు పావుడి గ్రామస్తులను గోలకొండకు పిలిపించి. గ్రామంజమాబందీలు
జెచుకాయించి సెలవు యిచ్చి అంపించేటప్పుడు. యీగ్రామస్తులుమనవి చేసు
కొన్నదియేమంటె. పూర్వం యీ గ్రామానకు చెరువువుండగా. చెరువు ఖిలపడిపోయిన
వెనుక అళియరామరాజువారు. పెద్దకాలువ అనిఒకకాలువ త్రవ్వించిరి. ఆకాలు
వనుంచి గ్రామంపొలానకు నీళ్లుబాలవు. ఇంకాఒకకాలువకు సెలవుదయచేసి త్ర
వ్వించితే యింకావిస్తారంగా పొలం కిరుదు ఆబాదు అవుతుంది అని చెప్పుకోగా. అదె
ప్రకారం వారు. దయచేసిరి. అక్కడనుంచి సెలవు తీసికొని గ్రామానకువచ్చిరి
38 అటుతరువాత యీ గ్రామస్తులు. ఆ జోలె సెలవుప్రకారం. గ్రామానకు పరమటు
క్షేత్రపాలకొండకు వుత్తరం. భైరవక్షేత్రానకు దక్షిణం. నదిమధ్యమందు తవిపెరపె
ట్టి. అక్కడనుంచి కాలువ త్రవ్వించుకొని. తెచ్చి మధ్యె ఒకజాగాన ప్రవాహం పెద్ద
కం. విస్తారంగావచ్చి. భూమి తెగకోసి ఉపద్రవం అవుతుంది. అని ఒకజాగాన విస్తారంగా రూ
కలు ఖర్చు చేసి ఒకతూము కట్టించి అగుమార్గంనీళ్లు వచ్చేటట్టుగా కాలువ పావుడి
పొలములోకి తీసుకవచ్చిరి. కాలువ పేరు పరమటికాలువ అనిపేరు. ఈకాలువనీళ్ల
లో. కొంతపొలం నూతనంగా. అచ్చుకట్టు వేయించి. కిరుదు చేసిరి. అటుతరువాత యీ
గ్రామం. కరణాలుపైకి. కరణం సీతాపతి. అనేవాడు గ్రామానకు పశ్చిమం పూర్వము
దురాయలవారిమన్నెంతరములో జంభయపాల్లెం. అనే గ్రామం వుండె. ఆగ్రామం ఖిల
ము అయి నందున కాలువ వచ్చిన తరువాత ఆగ్రామానకు తూర్పు దేవాలయా
లు పాడుబీర్ణము అయి వుండగా. అక్కడా గ్రామం నిర్మాణం చేయవలెనని యో

39 చన చేసి అక్కడ పూర్వం. వుండిన దేవాలయం. చుట్టూ పాముడి గ్రామానకు. పశ్చిమ
అరకోసు మీద ఒక గ్రామం. నిర్మాణం చేసి ఆ గ్రామానకు తమ తండ్రి శివరామయ్య పేరిట
శివరాంపురం. అనే పేరు పెట్టెను. తరువాత అక్కడ పూర్వం వుండిన. కేశవస్వామి దేవాలయం
శివాలయం. యీ రెండున్ను. శిథిలము అయి వుండగా. తిరిగి జీర్ణోద్ధారం. చేసి దేవుండ్లను
సంప్రోక్షణ. చేయించి ఆ దేవుండ్లకు. పాముడి పూజకు. చెన్నమాధవస్వామికి పూజచేసే
అర్చకులు సాతాని అప్పన్నను. కేశవస్వామికి నిష్కర్ష చేసి. కాశవిశ్వేశ్వరులకి భోగేశ్వ
రునికి పూజ చేసే తంబళమల్లప్పను. యీ ప్రకారం యిద్దరిని నిష్కర్ష చేసి ఆ దేవుండ్లకు
తళిహా దీపారాధనకు అర్చకులకు ఉదరపోషకు సర్వోదారం భూములో కొంత కాడారంభ
ములో కొంత యీ ప్రకారం మాన్యాలు నిష్కర్ష చేసి. యిచ్చిరి తరువాత ఒక హనుమంత
రాయక్షేత్ర నూతనంగా నిర్మాణం చేయించి. కేశవస్వామి దేవాలయానకు. అంచున యీ
శాన్య భాగాన దారులో ఒక దేవాలయం. కట్టించి ఆ దేవాలయంలో ఆంజనేయస్వామి
ని ప్రతిష్ఠ చేసిరి. ఆ మీదట పాముడి గ్రామం. కాపు జనం విస్తారంగా. వచ్చి బస్తీ అయినంద
40 న గ్రామంలో రైతులు. గ్రామానకు తూర్పు పొలము. బీడు వుండగా యింకా ఒక కాలువ త
వ్వించినట్టయితే యీ పొలం కిరుదు చేసుకొనెను. అని చెప్పుకొనినందున అప్పుడు గ్రామ
స్థులు నగిరి తట్టునుంచి సెలవు తెప్పించి. గ్రామంలో వుండిన ముఖ్య రైతు. నూసం గంగిరె
డ్డి. అనే వాడితో కాలువ తవ్వించమని. చెప్పి తవ్వించి. కాలువ కింద పొలము కిరుదు. చేసిన
ట్టయితే యీ కాలువ కిందనేను దశబంధం నిష్కర్ష చేసి యిప్పిస్తామన్నాము. అని చెప్పిన
దున. అప్పుడు ఆ గంగిరెడ్డి. అనే కాపువాడు. భోగేశ్వరుడు. చెన్నమాధవస్వామి దేవా
లయాలకు నయిఋతి భాగాన నదిలో తలపెరల తవ్వించి. అక్కడ నుంచే. గ్రామాన
కు ఆనుకొని. దక్షిణం నది వడ్డున. తవ్వుకొని. తూర్పు కాలువ. తీసికొని. పోయి తూర్పు

బీడువుండినపొలం యీ కాలువ నీళ్లలో నూతనంగా. అచ్చుకట్టు వేయించి కిరుదు
చేసెను. చేసిన వెనక ఆగంగిరెడ్డికి కాలువ కిందకిరుదు అయిన భూమిలో నగిరివా
41. రియెరత చేసిన గిరివారి సెల్వప్రకారం. దశబంధం. అనే పేరు. పెట్టి మాన్యం నిష్కర్ష
చేసియిచ్చిరి. తదారభ్యం ఆ కాలువను. గంగిరెడ్డి అనే కాలువ. పేరు వాడికెవున్న
ది. ఆ కాలమందు గోలమస్తులు గొలుము జమాబందీలు. చుకాయించుకొనేటందు
కు గోలకొండకు. పిలిపించగా. పోతూవుండురు. తానీషావారి ప్రభుత్వం వర
కు యీ ప్రకారం గోలకొండకు. చెల్లుతూ వుండెను. శాలివాహనశకం. ౧౪౪౦. అగు
నెల ప్రమాదీచనామ. సం॥ర. మాఘ శు ౧౧. లు. నిడిమామిడి. బసవాభట్లుకొమారు
డు. అయిన అనంతభట్లు. సాము దిగాలమంలో. పూర్వం నుంచివుండె. భోగేశ్వరస్వా
మి దేవాలయా. నకు వుత్తరం. పదిఅడుగులు. మీద అంచున. పూర్వనగరేశ్వర
దేవాలయం వుండి. దేవాలయం శిలమై వుండగా. జీర్ణోద్ధారం చేసి. దేవుండ్లను సం
ప్రోక్షణ. చేయించిన వివరం. నగరేశ్వరులు శ్రీమల్లికార్జున. లింగం ౧. యీ రెండు నన్ను
సంప్రోక్షణ. చేయించిన వైద్య. కట్టుబిల్లలకు. తమకు చెల్లే మాన్యం లోని దిమామిడివ
డిబిజ.వరీ. ౬౨. చేను. బీజవరీ. ౬౩ యీ ప్రకారం. ధారాగ్రహితంగా. యిచ్చినందుకే
శ్వరుడు. వినాయకేశ్వరుడు. భోగేశ్వర దేవాలయంలో. దేవుళ్ల పంనిధి నప్రతిష్ట
42 చేయించి. యీ ప్రకారం తనగురుతువుండేలాగున. భోగేశ్వర దేవాలయం. ఆనుకొని.
తూర్పున. నాగులబండకు శాసనం వేసివున్నది. ఇది గాకయీ భోగేశ్వరస్వామి దేవా
లయం. దక్షిణద్వారం. అంచున. పడమర బండకు వుండే. శాసనం. శాలివాహన శకం.
౧౪౪౦. అగునేటి. సం॥ మందు. బాగంటి నాగిశెట్టి కొమారుడు నందిశెట్టి రాతి
గరుడగంభం పెద్దది చేయించి. భోగేశ్వర దేవాలయానకు తూర్పుతట్టు. దేపారాధ

నకు సమర్పించినాడు. ఈప్రకారం శాసనం వేసి వున్నది. ఇది గాక. యీ గ్రామం పార్వతీ
దేవి దేవాలయం. ద్వారం అంచున. పడమర బండకు శాసనం వుండేది. అక్షరాలు. కనుపిం
చవు మాసిపోయినవి. యీ గ్రామానకు పశ్చిమం. మండపమీద. చెలూసుందుకు.
శాసనం వేసినది. అక్షరాలు మాసిపోయినవి. కనుపించలేదు. ఇదిగాక యీ గ్రా
మానకు. యీశాన్యభాగమందు సోముదెమ్మ దేవాలయం పూర్వమందు. కొం
43. చెము గా గర్భస్వహం శిలామంటపంనూ. కట్టించి వుండిరి. శాలివాహన శకము
౧౪౩౨ అగునేటి విరోధికృన్నామ. సం॥ శ్రావణ. శు ౧౧ లు శ్రమతు చేస్తసాగి
సెట్టి. భోయిళ్లనికొమారుడు. అప్పన్నభోయిడు. చౌడేశ్వరి సోముడెమ్మకు ధర్మమంటు
పమున్నూ. కట్టించి. రాతి గరుడస్తంభమున్నూ చేయించి. సమర్పించి. యీప్రకారం తన
గర్భ ఉండేలాగున. దేవాలయం అంచున నిలువుబండకు. శాసనం వేసి వున్నది. ఇట్లాకొ
న్నాళ్లు జరిగినమీదట ఆదీషాహవాదు కాలం అయినందున. ఢిల్లీ తట్టునుంచి. ని
జాముమల్కులు ౭. అసఫజహా దవులతు. హైదరాబాదు. చేరి. కల్లు కర్నాటకరాజ్యం. చేస్తూ
వుండగా. కొన్నాళ్లు జరిగినమీదట. అరకాడు పరగణానకు సాదుల్లాఖానుసు
బేదారు మొకరరు అయి. అరాడుపరగణానకు. చేరి. అర్కాడు. తట్టు జాగా. చే
44 సి కాముబారు. చేస్తువుండగా యీ సోముడి పరగణా అరకాడు. కిందనే చెల్లుతూ
వుండెను. ఈప్రకారం తురుషకులు ప్రబలమైనందున సోముడి గ్రామానకు ఉత్తరభా
గమందు సమీపాన నమాజు గహా కట్టించిరి. అందులో తురకవాండ్లు సం॥ నకు
పండుగపూటన మాజు. గహాకు పోయి. తమ వేదము చదివి. అక్కడనుంచి. తమయిం
టికి వచ్చి చేరేది. ఇట్లా మరియాదలు నడిచేటందుకు నమాజు గహా కట్టించిరి. తప్ప
యిం యీ గ్రామానకు నమాజుగహా వుండలేదు. ఈప్రకారం అరకాడు. కిందనడి

చేదినాలలో. ఆసమయమందు యీ పాముడి గ్రామంలో పినాకినీనదికి ప్రా
ర్ణప్రవాహం వచ్చి. గ్రామంలోకి నీళ్లు ప్రవేశం అయినది. వద్దున కొన్ని యిండ్లను
సహా వుపద్రవం అయి కొట్టుకొనిపోయెను. అటుతరువాత పాముడి గ్రామంలో
45. కాటూరి తి. జనార్దనాచార్యవారు. తమ శిష్యులలో సహా పాముడిలో వాసం చే
సికొని వుండినప్పుడు. యీ జనార్దనాచార్యులవారి శిష్యుడైన. సఖరె భీమాభ
ట్లు అనేవాడు. కృష్ణానది నివృత్తితీరమందు. చక్రతీర్థం అనే స్థలమందు. స్నానం
చేస్తూవుండగా తన చెంబు చక్రతీర్థంలో పడి ముణిగినందున. చక్రతీర్థంలో నీ
ళ్లు విస్తారంగా వుండగా. అందులో మునిగి. చెంబు బయటికి తీయవలెనని యో
చన చేసి. మునిగేటప్పుడు. ఆ చక్రతీర్థంలో. పాషాణ విగ్రహం హనుమంత
రాయని విగ్రహం. చేతికి చిక్కినందున. బయటికి తెచ్చి. రెండోసారి తన చెంబు
నిమిత్తం. మునిగేటప్పుడు. చేతికి చెంబు చిక్కి తాను బయటికి వచ్చెను. అప్పుడు
ఆ హనుమంతరాయని విగ్రహము తన యింటికి తీసికొని వచ్చెను. ఆ నాడు రా
త్రి యీ సఖరె భీమాభట్లుకు స్వప్నం అయినది యేమంటే నన్ను పినాకినీనది
లో. పాముడి అనే గ్రామంవద్ద ప్రతిష్ఠ చేసి పూజచేస్తూవుండమని. స్వప్నం అయి
నందున. ఆమరసునాడు. చక్రతీర్థాననుంచి ప్రయాణం అయి. తన ఆచార్య
46. లయిన. కాటూరి జనార్దనాచార్యులవారి వద్దకు వచ్చి పాముడికి చేరెను. ఆ విగ్ర
హాన్ని తమ ఆచార్యులవారికి యిచ్చెను. ఆ ఆచార్యులవారు ఆ ప్రతిమను తన
యింట్లోనే వుంచుకొని. కొన్ని దినములు పూజచేసుకొంటూ వుండేటప్పుడు. యీ జ
నార్దనాచార్యులవారికి. స్వప్నం అయినది. యేమంటే నన్ను యీ పినాకినినదిలో.
ప్రతిష్ఠ చేసి వుంచి. పూజచేస్తూవుండమని. చెప్పినందున యీ యీ ఆచార్యులవా

రు. స్వహస్తపరహస్తంలో. ధ్రవ్యం సంపాదించినదిలో. ఒకపెద్దశిలవుంటే ఆశిలమీ
దరెండుస్తంభాలు. కొంచెం బయలుగావుంచి ఆశిలమీద అష్టబంధన
చేయించి యీఆంజనేయస్వామివిగ్రహాన్ని స్థాపనచేసిప్రతిష్ఠచేసి పూజచేసేట
ందుకు ఆరంభముచేసిరి. తదారభ్యం పూజ అవుతూవున్నది. ఈహనుమంతరాయడు.
47 పాముడిగాలిమంలో వుండినవాడుకాడు. చక్రతీర్థనుంచి. తెచ్చిప్రతిష్ఠచేసినది.
యీజనార్దనాచార్యులవారి పౌత్రులైన వాసుదేవాచార్యులవారు. యీదినంవరకు.
ఆంజనేయస్వామి పూజచేస్తూవున్నారు. తమపెద్దలు కట్టించిన జాగాగనుకయీ.
పాముడిగాలిమంలో వాసంచేస్తూవున్నారు. తదనంతరం కడప ఆపాలెంతానకు
మయానాజాఫ్ఖానువారు నబాబు గిరికివచ్చి కడప ఖాయం. చేసి. కొంతసీమ విచా
రిస్తూవుండిరి. అప్పుడు గుత్తికిల్లా హైదరాబాదు. సుచెల్లుతూవుండెను. ఈపా
ముడితాడిపత్రి యింకాకొన్ని తాలూకాలు. ఆరకాడుకింద నడుస్తూవుండెను.
గండికోటవగైరాతాలూకాలు. కడపమయానావారికి. నడుస్తూవుండెను.
ఈప్రకారం నడుస్తూవుండగా. హైదరాబాదు. నిజాంనవాబులు. వారితట్టునుం
చి. యీపాముడిపెలదతైనతాలూకాపరగణాలు. కడపమయానాదా
వుత్ఖానునకి. యీపాలెంతం జాగీరు అయి. కడపకింద నడుస్తూవుండెను. ఆరాకాడు
48 వారియిలాకా. తప్పెను. ఆసమయములో. యీజాగీరుదార్లు యీపాముడిగా
మానకు ఆరకాడుతట్టునుంచి. కొంతమంది. రంగారెడ్లనుతెచ్చి. యీపా
ళ్లో కవులు యిచ్చి యీడనివిపిరి. కొంతబస్తీ అయెను. ఈదావూత్ఖానునికి ముగ్గు
రుకొమాళ్లు. వివరము. ౧ చెంబుమియ్యా ౧ గుడ్డినబాబు ౧ అబ్బులనబీఖాను.
ఈప్రకారం ముగ్గురుకొమాళ్లు వుండిరి. దావూత్ఖానుడు కొన్నిదినములు వుండిపో

చేస్తూవుండి. చనిపోయినపిమ్మట. అతనికొమారుడు. చెంబూమియ్యాఖాను కడ
పమొదలుకొని ఘుండికోట పర్యంతరం కొంతతాలూకానడుస్తూవుండెను. గం
డికోటదగ్గరనుంచి. పశ్చిమం వురవకొండ పేమదమతె అబ్బులేనబీఖానునికి.
కొన్నితాలూకాలు నడుస్తూవుండెను. గర్జిసబాబుకుతాలూకాలు. యేమి
దడువలేదు. ఈప్రకారం వ్యవహారం చేస్తూవుండిరి. ఈప్రకారం వ్యవహారం చే
స్తూవుండెటప్పుడు వారితట్టునుంచి. కందనూలు నవాబుమతుఖానుడు అనే
49 సరదారుడు వేసూరు గ్రామములో తమదగ్గర కొలువు కొలుస్తూవుండగా
ఆనవాబుమతుఖానునికి. పామిడితాలూకా జహాగీరు. యిచ్చిరి. ఆనవాబుమతుఖా
నుడు. ఆనే సరదారుడు. యీదకువచ్చియుండేవుండి జహాగీరు అనుభవిం
చుకొంటూవుండెను. అప్పుడు యీపాముడి గలమం ఆనుకొని. కిల్లాకొట్టి
గోడకట్టించి. బురుజులు వగైరా కట్టించి. వాకిండ్లు వేర్పరచి. జవికట్టించి
కోట బందోబస్తు చేసుకొని. వుండెను. ఈనవాబుమూవ్వానుడు. యీవూరిదగ్గర
నాల్గు సం॥రాలు. జహాగీరు అనుభవించుతవుండెను. ~~ఈనవాబుముఖ్ఖానుడు.~~ అటు
తరువాత. నవాబుఖ్ఖానునికి. తగైరు చేసి. తమదగ్గరకు పిలుపించుకొని. తమతమ
తట్టునుంచి. రహెమానుఖానుమయూజా. అనేవాడికి. యీ తాలూకా ఫౌజుదారి
గిమాములాంసహా. మొకరరు చేసి. అంపించిరి. అరహెమానుఖానుడు. యీతా
లూకా వ్యవహారం. చేస్తూవుండగా. కొన్నాళ్లు జరిగినమీదట వుదిరిపికొండ
50 లోకావలివారు. జున్నముసలప్పనాయడు. వుండగా. యీ ముసలప్పనాయని
కి. కావలివర్తనలు. నడిపించేదానికి. హారక్షక తత్తు చేసి. అదావతు చేసినందున,
యీముసలప్పనాయని కొమారుడు. అయిన చినజోగినాయడు యీరహె

మానుఖాను నిమీద. యీతాలూకాలలో. తమకు నడిచే కావలి రుసు
ము. మాన్యాలు వగైరా హరకతు చేసినాడనే. అదావతు చేత. సమయం
చూచి యీరవో మానుఖానుణ్ని కొట్టివేసెను. ఆరవో మానుఖానుని.
పెండ్లాము ఆశాబీబికి. కడప మయానాశావారికు మొఱ చేసెను. జన్నము
సలప్పనాయుని తట్టునుంచి పాముడి గ్రామం కావలి మాన్యాలు ఏయుకియు
దస్తము. బొజవరిమడి. మంకిరాజు. కాలువ దగ్గర యీద్దుము. బొజవరి మడియీ
ప్రకారం. నల్తుము మడి. దానపూర్వకముగా దానపత్రము. వ్రాసి. శాలివాహ
నశకవర్షంబులు. ౧౬౨౪. అగునేటి చిత్రభాను. సం॥రమందు. నిష్కర్ష చే
సియిచ్చినారు. తవో మానుఖానుడు పోయిన వెనక వాడి అల్లుడు. అయినఘా
సిమియ్యా. ఒక సంవత్సరం దనుక వ్యవహారం. చేసిన తదనంతరం. ముల్లవారరాయు
డు. రెండు సంవత్సరాలు. యీతాలూకా వ్యవహారం చేసెను. తదనంతరం గాజి
బచ్చిరామన్న పంతులువారు. వ్యవహారం చేస్తూవుండెను. అప్పుడు. శక ౧౬౨౨ అ
గునేటి యువనామ. సం॥ రం॥ యీపరగణా వ్యవహారం. చేస్తూవుండి. శింగనమల ప
రగణా వ్యవహారం. విచారించుకొనేటుందుకు పరగణా తట్టు పోయిరి. ఆసమయ
మందు. పేషువా వారి తట్టునుంచి. సిద్దోజీ. ఘోర్పడే వారి. కుమారుడు. మురారిరా
వు. ఘోర్పడె మమ్మలకత్మదారుగారు. ఆరువేల సత్రములో. సొండూరు నుంచి.
వచ్చి యీపాముడి గ్రామం కాపుదనం వగైరా. బాలాబస్తీవుండగా. అప్పుడు వ
చ్చి గ్రామం దరోబస్తులు తాయించి. పూరు ఘిరాయించుకొని. దరోబస్తుం
రయితులను. నిలుపుకొని. లక్ష్మయ్యాపొయులు దనుక. పుళ్లోయి. వసూలు. చేసికొ
ని. గ్రామం వ్యవహారం చేసే. నల్లురుకేరణాలను సహాపెం తుత్తే సికొని. గ్రామాన

52. కుయిరుపై కోసుల మీద. పుటవెపర్తికి. ఓడుక పోయెను. ఆడకు పోయిన వెన
క యీ గాలిమం వరదాలకు. ఖర్చువెచ్చాలకు యిచ్చి తిరిగి గాలిమానను షల
వు యిచ్చి అంపించిరి. తదనంతరం యీ గాలిమాలు. టాయించుకొని పోయినప
ర్వానము కడప లో మయాజా. అబ్దుల్ నబీఖానువారు విని అప్పుడు తమత
ట్టునుంచి యీ పాముడి గాలిమరి. కొలు యిచ్చి బస్తీ చెయుమని. సేహాలు చందు.
అనేవాణ్ణి యీడకు అంపించిరి. సేహాలు చందు యీ గాలిమానను వచ్చి కొలు
యిచ్చి గాలిమం అజాదు చేసుకవుండెను. అప్పుడు అబ్దుల్ నబీఖానుడు కడప
తట్టునుంచి. కొంతమంది తైతులను. రంగారెడ్డి వాండ్లను. యీ గాలిమానను ఉం
పించెను. అప్పుడు కొంత బస్తీగా వుండెను. తదనంతరం. యీ అబ్దుల్ నబీఖానుడు కా
లం చేసెను. అటుతరువాత. అబ్దుల్ నబీఖానునికి. కొమారుడు గని మియ్యా. అ
నేవాడు. చెంబు మియ్యాకు మసీదు. మియ్యా అనేవాడు. యీ ప్రకారం. యిద్దరు
53 కుమార్లు వుండిరి గడ్డి నబాబుకు కొమార్లు లేరు. ఇద్దరు సేదరులు. అయివుండగా
వానిత మృతుడు. అయిన గడ్డి నవాబు. కొన్ని దినములు రాజ్యం వ్యవహారం చేసెను
తదనంతరం. మసీదు మియ్యా. కడపా గుర్రం కొండా. మొదలైన తాలూకాలు
రాజ్యం దరోబస్తు. బందోబస్తు చేసికొని. తమ్ముడు. అయిన. గనీ మియ్యాకు గండి
కోటకు వుత్తరం. మూడు కోసుల మీద చిన్నపసుపుల. పెద్దపసుపుల. గయింకాచు
ట్లూటూ వుండగా. గాలిమాలు ఉభయం. వాళ్లు గాలిమాలు. జహాగీరు. మొకరరు. చేసి
యిచ్చి తనప సీమంతా వవహారం. చేస్తూవుండెను. ఇట్లా కొన్నిదినములు జరిగిన పి
మ్మట. గనీ మియ్యాభీత మృతుడు. అయిన మసీదు మియ్యా లోనాకు అర్ధరాజ్యం.
పంచియియ్యమని. అడిగినందున. అప్పుడు ఘండి కోట. దొగలిసుంచి. పరమత

తాలూకు అంతా వ్యవహారం. స్వాధీనం చేసి. పాళెలు. పేష్కస్తీ. రూకలు సహా
స్వాధీనం చేసి యిచ్చెను. ఈప్రకారం. కొన్నిదినములు. వ్యవహారం చేసికొంటూ వుం
డిరి. తదనంతరం. గుత్తిదుర్గం మొగలై. హైదరాబాదు నిజాముల్లిఖాను నిఅధరపున
౫౪ వుండి-ఆ కిల్లాలో. వుండిన మందిములు రావు ఘోర్పడే గారిలో. ఫితూరి చేసి
గుత్తిదుర్గం మురారిరాయునికి స్వాధీనం చేసిరి. ఆకాలమందు మురారిరాయని
~~సాధీనం చేసిరి.~~ వద్ద జనబలం విస్తారం లేదు. మురారిరాయుడు. గుత్తిదుర్గం మీ
ద. నేకాయంగా. వుండెను. (శ్రీ)వయ ఖ నామ సంవత్సరమందు. పాముడిగాలవంలో
వుండే కరణం వెంకటాచలం. పాముడిగాలమాలకు. పరమటు వాయువ్య భాగాన
ఒక కోసు మీద. అడవియుండగా. అడవి నరికించి. పాముడి పొలిమేర. సరిహద్దున.
గ్రామం నిర్మాణం చేసి. ఆ గ్రామానకు. పేరు తమయిలవేల్పు. దేవుడు. వుమామ
హేశ్వర. పురం. అనే పేరు పెట్టెను. తదనంతరం పాముడిగాలమానకు పడమర అర
కోసు మీద పూర్వం వుండిన. శిలాపురం అనే. గ్రామం పాడు అయి వుండినందున. అకర
డకు సమీపానమూతనంగా గ్రామం మొదలు కట్టించి. శివరాంపురం. అనే నామ
ధేయం వుంచెను. మహేశ్వరాపురానకు జనులు. మహేశ్వరపురం. అని వాడుకొంగా
శూద్రులు మొదలైనవారు (పు) ముత్తపల్లె అని వాడుకొంటున్నారు. శివరాం
పురానకు మున్ను. పూర్వం వుండిన. శిలాపురం. అని అనుకొంటూ వున్నారు. పాముడి
౫౫ గ్రామం చెరువుకు ఆగ్నేయ భాగాన సమీపాన. ఒక గ్రామం కట్టించి. ఆ గ్రామాన
కు. తమ తల్లి పేరు. లక్ష్మీపురం. అనే పేరు. పెట్టెను. ఈ మూడు గ్రామాలు మున్ను కరణ
యుగ్మ వెంకటాచలం. కట్టించినవే కాని పూర్వం గ్రామాలు. వుండలేదు. ఇట్లా
వుండగా. శాస్త్రీయ యావత్తు ఘూలు మెలు అయి వుండగా కడపనబాబు గసి

మియ్యాళీ తరఫునుంచి గురవప్ప అనే షాజుదారుడు షా పాముడి గాలిమం వ్యవ
హారం చేస్తూవుండగా నానా నరసింగరాయుడు అనేవారు కొంత ఫౌజు జమచే
సికొని రాయదుర్గంనుంచి యీ పాముడి గాలిమానకు వచ్చి గురవప్ప షాజుదారు
డువుండగా మూడు నెలలు ముట్టడి చేసి పాముడి గాలిమం ఖిల్లా ఠాణా వేసికొ
ని నరసింగరాయుడు పాముడి [illegible] లోనే ఖాయం గావుండెను. తదనంతరం పే
ష్వావారి తట్టునుంచి అప్పా బలవంతరావు అనే సరదారుడు భారీ జమీయతుతో
పరస్పరం గా కడప సిద్ధవటం జేరి కడప నబాబు మసీదు మియ్యాళీ ప్రబలము అయివుం
డగా మసీదు మియ్యాళీలో లడాయి చేసి లడాయిలో గామ సీదు మియ్యాను కొట్టివే
సి కడప ఠాణా తీసికొని కడప గుర్రంకొండ వగైరా పాలెంతాలలో తన ఠాణా వుంచి
ఆడనుంచి ఆర్కాడు పాలెంతాలకు పోయెను. మరి ఆరు నెలలకు ఆ బలవంతరా
56 యుడు కడపకు వచ్చి ఆడనుంచి గుత్తికి రావలెనని తమ జమియ్యతులో గుత్తి కిల్లా
లో వుండే మురారావు ఘోర్పడే వారి ఛాటకి వచ్చెను. ఈ పాముడి గాలిమంలో నానా
నరసింగరాయుడు ఆరు నెలలు పర్యంతరం వ్యవహారం చేస్తూవుంటూ పాముడిలో
నేవుండగా యీ సమాచారం బలవంతరాయుడు వారు విని యీ నరసింగరాయణ్ణి
గుత్తికి పిలిపించుకొని గుత్తి సమయావత్తూ మురారాయణ్ణి స్వాధీనం చేసి యీ నర
సింగరాయణ్ణి తనవెంట తీసికొని పునహాకు పోయి శ్రీమంతులవారి ఛాటి యీ
నరసింగరాయణ్ణి చేయించెను. శ్రీమంతులవారు యీ నరసింగరాయణ్ణి షా
ద బాబాదయ వుంచి గుర్రంకొండ పాలెంతానకు వ్యవహారానకు అంపించిరి. ఈము
రారాయుడు గుత్తి పాలెంతం యావత్తూ వ్యవహారం చేస్తూవుండెను. ఈప్రకారం
వుండగా పాముడి గాలిమంలో పూర్వం కడప మయానా వారికి పాముడి గాలిమం

నకు తూర్పున బతె కాలువ వుండగా మధ్యే భేలం అయి వుండినందున మురా
రాయడనే మన్యంతరంలో వూర గొంచి సాగుబడి కాలు యిచ్చి గుత్తి సుబవ్వగా
నడిపించితే అయిదు సం॥ రాలు కాలువ పెట్టుంచుకొని గొంచి రయితులు కా
57 లువ తవ్వించి కాలువ కింద పొలం కిర్దు చేసిరి. ఆ కొత్త కాలువ యిప్పుడున్ని
వున్నది. కాలువ తవ్వించినప్పుడు వూరికి తూర్పు ఆనుకోని కోట వేసివుండగా. ఆకో
ట వాండ్లు తమ తమ పంపులలో లోపల లోచింత చెట్లు యింకా కొన్ని దిన్సులు
చెట్లు వేసి వుండిరి. ఆ కోట కొట్టిన వెనక. చెట్లు నాగిరెడ్డి అనేవాడు కాపాడెను.
ఆ చెట్లు యీవేళకు గుంపుగా వనం వున్నది. ఇంతలో వాంజేల అనంతపురాన నుంచి
బసవప్పనాయడు కొంత ఫౌజుతో వచ్చి. యీ పాముడి గఢం కొంతలూ
టి చేసుకపోయెను. తదనంతరం శ్రీరంగపట్నము పాలెంతానకు మైసూరురా
జు తట్టునుంచి హైదరల్లీఖానుడు. ప్రబలమయి వుండి. శ్రీరంగపట్నం పాలెంతం యీవత్త
అధికారం చేస్తూవుండి. కొన్ని సం॥ రాలు. గడిచిన పిమ్మట కడప పాలెంతానకు భూ
రిజ మియ్యా తుట్టె చేరి. కడప నబాబు. ముపేదు మియ్యా కొమారుడయిన. అబ్దుల్
హాలీం ఖాన్ని కొట్టివేసి. కడప పాలెంతానకు. థానా వేసి. అక్కడనుంచి. గుత్తి
కి వచ్చి. ఆంగీరస సం॥ రం. మొదలుకొని. యిరువైనాల్గు సం॥ రాలు రాజ్యం చేస్తూ
వుండగా యీ మన్మథ సం॥ రమందే గుత్తికి వచ్చి గుత్తి థానా వేసికొని. మురారా
యడనే కైదు చేసుక. తమ సైన్యముతో పెంటువేసుకపోయి. కపాలదుర్గం మీ
ద వుంచెను. ఆదుర్గం మీదనే. మురారాయడు. కాలంపోయెను అప్పుడు పేషవా
వాటి వారి అమలు నిలిచిపోయెను. ఇట్లా కొన్నాళ్లు గడిచిన మీందట. హైదరు
న బాబు కొమారుడైన. టిప్పుసుల్తాను ప్రబలమయి. రాజ్యం యీవత్తూవిచా

౬౪ రిస్తూవుండగా సాధారణ సం॥ర మందు. పేష్వావారి తట్టునుంచి. హరిఫంతఫ
డికె తాంతె. అనే సరదారుడు. టిప్పు మీదికి యుద్ధానకు పోతూవుండగా యీ
పాముడికి వచ్చి. పాముడి ఠాణావేసికొని. సత్తి సరదేశాయి. నరసింగరాయని
కొమారుడయిన. రామరాయణ్ణి యీ పాముడిలో వుంచి. శ్రీరంగపట్నానకు త
ర్లిపోయిరి. తాగాయితే ఆరునెలలు పర్యంతరం. హరిపంతు తాంతే వారి ఠాణావుం
